నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 7, మార్చి 2024 16 పేజీలు





# మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు పూర్తి

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



16లో...



- డబ్బులు చెల్లించినా పంపిణీ చేయని గొర్రెలు
- గొర్రెల పంపిణీ పథకంలో అవకతవకలు జరిగాయి అని కాగ్ నివేదిక వెల్లడి
- రైతులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వ నిర్ణయం

వివరాలు 2 లో..

## గొర్రెల పంపిణీలో అక్రమాలపై

# విచారణ



ప్రభాతవార్త, సూర్యాపేట : గత ప్రభుత్వం గొర్రెల కాపరులను ఆదుకునేందుకు ఉపాధి కల్పించేందుకు గాను 2017లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. మొదటి విడతలో గొర్రెలను పంపిణీ చేసినప్పటికి రెండవ విడతలో గొర్రెల పంపిణీలో గత ప్రభుత్వం విఫలం అయ్యింది. రైతులకు వాటాగా చెల్లించిన సొమ్ము బ్యాంకుల్లోనే ఉంది. డీడీలు తీసి ఖాతాల్లో జమ చేసినప్పటికి గొర్రెలను పంపిణీ చేయకపోవడంతో గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదటి విడతలో పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లు సైతం పలు చోట్ల ఆచరణలో కార్యారూపం దాల్చకపోవడంతో భారీ అవినీతి చోటుచేసుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది.



## గతంలో వడగళ్ల వాన బాధిత రైతులకు

# నష్టపరిహారం అందించాలి

- రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూడాలి
- నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- రాజాపేట రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గంలో ఇటీవల వడగళ్ల వానలు ఎక్కువ ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి పంట నష్టపరిహారంను ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకున్న బ్యాంకర్ల ద్వారా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

వివరాలు 16 పేజీలో...

నిందితుల వద్ద అరు లక్షల నగదు, 4 కార్లు స్వాధీనం

2 లో..

# అంతర్ రాష్ట్ర డీజిల్ దొంగల అరెస్ట్



మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త
గత కొంత కాలంగా యధేచ్ఛగా సాగుతున్న ఈ దోపిడికి నల్లగొండ జిల్లా పోలీసులు చెక్‌పెట్టారు. అంతరాష్ట్ర దొంగలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారి వివరాలను బుధవారం జిల్లా ఎస్‌పి చందనాదీప్తి వెల్లడించారు.

- సంధిగ్ధతలో అధికారులు
- అయోమయానికి గురవుతున్న అన్నదాతలు





## రుణమాఫీపై

# స్పష్టతనివ్వని ప్రభుత్వం

గుండాల ప్రభాతవార్త: రుణమాఫీ పథకంపై విధివిధానాలు ఖరారు కాకపోవడంతో పాటు ప్రభుత్వం స్పష్టతనివ్వకపోవడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది. వాస్తవంగా గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆనతి కాలంలోనే రెండు లక్షల పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని, ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించవద్దని స్పష్టంగా హామీ ఇవ్వడంతో బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను తిరిగి చెల్లించడానికి వ్యవసాయ రైతాంగం ముందుకు రావడం లేదు. దీనికి అంతటి కారణం బ్యాంకులో తీసుకున్న పంట రుణాలను ఒక కుటుంబానికి రెండు లక్షల వరకు మాఫీ చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఇటీవల ప్రకటన చేయడంతో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లిస్తే మాఫీ పథకంలో తమ పేరు చోటుదక్కదన్న భయంతో బ్యాంకర్లకు తీసుకున్న పంట రుణాలకు కనీసం వడ్డీలు చెల్లించడానికి ముందుకు రాని వాతావరణం గ్రామాల్లో నెలకొననది.

2వ పేజీలో...

# గొర్రెల పంపిణీలో అక్రమాలపై విచారణ

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే గొర్రెల పంపిణీ పథకంలో సమగ్ర విచారణ జరిపించేందుకు నిజాలను నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పశుసంవర్ధక శాఖ, పాడి, మత్స్యశాఖలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన అనంతరం గొర్రెలు, చేపపిల్లల పంపిణీలో చోటుచేసుకున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించేందుకు నిర్ణయించారు. ఈ మేరకు అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో అవకతవకలు చోటుచేసుకున్న ప్రాంతాల్లో ఇందుకు బాధ్యులైన అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. వాస్తవంగా క్షేత్రస్థాయిలో గొర్రెల యూనిట్లు కనిపించని పరిస్థిని నెలకొంది. గొర్రెలను కొనుగోలు చేసి గొర్రలె కాపరులకు పంపిణీ చేసినప్పనప్పటి ప్రస్తుతం క్షేరసథయిలో అమలులో ఉన్న దాఖలాలు కనిపించడం లేదు. గొర్రెల కొనుగోలు, చేపిపిల్లల పంపిణీ లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో విచారణ జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. సదరు శాఖ అందజేసే ప్రాథమిక నివేదికలో అవినీతిఅక్రమాలు జరిగినట్లు రుజువైతే అవినీతి నిరోధక శాఖకు అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో ఎక్కడ అవినీతి చోటుచేసుకుందో ఆయా ప్రాంతాల్లో అధికారులు ఆందోళన చెందుతున్నారు. మొదటి విడతగా ఈ పథకం కింద రాష్ట్రంలో రూ.3955 కోట్లు రుణం ఇచ్చిన జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రెండవ విడతగా ఎందుకు రుణం ఇవ్వలేదని సందేహాలు తలెత్తాయి. గొర్రెల పంపిణీ పథకంలో భారీగా అవకతవకలు చోటుచేసుకున్నాయి. ఈ మధ్యకాలంలో కాగ్ నివేదికలో పేర్కొన్న విషయం తెలిసిందే. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించింది. నిధులను బినామీ పేర్లతో ఇతర వ్యక్తుల ఖాతాల్లోకి నిధులను మళ్ళించినట్లు సమాచారం ఉండడంతో శాఖ పరంగా చర్యలు లేకపోవడంతో విజిలలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో విచారణ జరిపించనున్నార కాగ్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలనే నిర్ణయానికి వచ్చింది. రెండవ విడత గొర్రెలలు పంపిణీ చేయడంతో చర్చనీయాంశం అయ్యింది. శాసనసభ ఎన్నికలకు ముందు రెండవ విడత గొర్రెల పంపిణీకి ప్రభుత్వం ఊపు చేసినప్పటికి ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో మధ్యలోనే నిలిచిపోయింది. నేటికి గొర్రెలు, చేపపిల్లలను పంపిణీ చేయడకపోవడం పశు సంవర్ధక శాఖలో పలు ఫైల్స్ కనిపించకుండా పోవడం, అవినీతి చోటుచేసుకుందని కాగ్ నివేదిక పేర్కొనడంతో ప్రభుత్వం విచారణ జరిపించేందుకు చర్యలు చేపట్టాలింది. రైతులు తమ వాటాగా 25 శాతం సొమ్మును డీడీల రూపంతో బ్యాంకుల్లో జమచేశారు. నాలుగైదు సంవత్సరాలుగా గొర్రెల పంపిణీ కి గొర్రెల కాపరులు ఎదురుచూస్తున్నారు. రైతుల వాటా కింద 25 శాతం చెల్లించగా .. బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. గత ప్రభుత్వం పంపిణీ చేయకపోవడంతో ఎంతో మంది గొల్లకాపరులు 25 శాతం డబ్బును బ్యాంకు ఖాతాలో జమ చేయలేదు. పథకం అమలులో అనేక రకాల అనుమానాలు చోటుచేసుకోవడంతో, ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం గొర్రెల పంపిణీని ఆదేశించింది. పశు సంవర్ధక శాఖను ప్రక్షాళన చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదేవిధంగా పాడి రైతులకు ఒక్కో లీటర్‌పై ప్రభుత్వం ఇచ్చే రూ.4 ప్రోత్సాహకాన్ని మూడేండ్లుగా ఇవ్వడం లేదు. దీంతో కోట్ల రూపాయల్లో బకాయిలు పేరుకుపోయాయి. పాడి రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాన్ని ఏప్రిల్ నుండి క్రమం తప్పకుండా ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులుజ రిగేలా చూడాలని ప్రభుత్వం భావిస్తుంది. పశుసంవర్ధక శాఖను మరింత పటిష్ట పరిచి రైతుల సమస్యలను, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. గొర్రెలు, చేపపిల్లలల పథకంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలకు, బాధ్యతైన అధికారులపై సైతం కొరడా జులుపించేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతుంది. దీంతో అవినీతికి పాల్పడిన అధికారుల్లో ఆందోళన మొదలైంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వాస్తవాలు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రాథమిక నివేదికలు అక్రమాలు తెలిపే అవినీతి నిరోధక శాఖతో పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించి నిజాలను నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

# రుణమాఫీపై స్పష్టతనివ్వని ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఇది ఇలా ఉండగా తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించకపోతే ఏడు శాతం వడ్డీకి బదులు 13 శాతం వసూలు చేయాల్సి వస్తుందని బ్యాంకర్లు గ్రామాలకు వచ్చి రైతులకు తేల్చి చెబుతుండడంతో అన్నదాతలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో రుణమాఫీ పథకం ప్రకటన చేసినప్పటికీ, రైతుకు ఎంత మాఫీ జరిగిందో నేటికి బ్యాంకు అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో పాటు వచ్చిన నిధులు తిరిగి వెళ్లినట్లు పేర్కొనటంతో రైతులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. దీనికి అంతటికి ప్రధాన కారణం తీసుకున్న రుణాలను ప్రభుత్వం ప్రకటించిన కటాఫ్ తేదీ తర్వాత రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలను తిరిగి చెల్లించిన సందర్భంలో గతంలో ఉన్న పంట రుణాల ఖాతాలను ముగించి, తిరిగి పంట రుణాలు పొందే సందర్భంలో కొత్త ఖాతాలు నమోదు చేసి ఉండడంతో ఈ పరిస్థితికి దారి తీసినట్లు తెలుస్తుంది. గతంలో ప్రభుత్వం రుణమాఫీ నిధులు జమ చేసే సందర్భంలో ఏ రైతు ఎంత మొత్తం బ్యాంకులకు తిరిగి చెల్లించాలో, సదర్ రైతుల ఖాతాల వివరాలతో పాటు సమగ్ర నివేదికల రూపంలో ప్రభుత్వానికి చేరవేశారు. ఇదిలా ఉంటే ప్రభుత్వానికి నివేదికలు పంపించిన సందర్భంలో రైతులకు ఒక ఖాతా ఉంటే రుణమాఫీ నిధులు జమ చేసే సందర్భంలో మరో ఖాతా ఉండడంతో ప్రభుత్వం విడుదల చేసిన నిధులు రైతుల ఖాతాలో జమ నోచుకోకుండానే తిరిగి వెళ్లడంతో ప్రస్తుతం గ్రామాలకు వచ్చే బ్యాంకర్లకు తిరిగి చెల్లించడానికి మొగ్గు చూపడం లేదు. ప్రభుత్వం ఇటీవల రుణమాఫీ నిధులను రైతుల ఖాతలో జమ చేయడం జరుగుతుందని, అప్పటివరకు ఏ ఒక్క రైతు బ్యాంకులో తీసుకుని రుణాలను తిరిగి చెల్లించవద్దని స్పష్టమైన ప్రకటన చేయడంతో మరింత గందరగోళ పరిస్థితులకు దారి తీసింది. కాగా రైతు బంధు కింద ఇప్పటి వరకు కేవలం 181063 మంది రైతులకు గాను రూ.112.10 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. అలాగే రుణమాఫీ కింద జిల్లాలో 59726 మంది రైతులకు గాను రూ.364.75 కోట్లు మాత్రమే విడుదల అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో రైతులు తీసుకున్న బకాయి రుణాలను సకాలంలో వసూలు చేయాల్సిందేనని, స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో రైతుల నుంచి పంట రుణాలు వసూలు చేయడానికి బ్యాంకర్లు రైతుల వద్దకు వస్తే తీవ్ర సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి రుణాలు వసూలు చేయాల్సిందే అంటూ ఒకవైపు ఆదేశాలు జారీ చేస్తుంటే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీపై స్పష్టమైన విధి విధానాలు ఖరారు చేయకపోవడం పట్ల నెలకొన్న గందరగోళానికి సంబంధిత అధికారులు స్పందించి ఏ మేరకు తెర దించూరో వేచి చూడాల్సిందే.

# అంతర్ రాష్ట్ర డీజిల్ దొంగల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి



ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా బొల్లేపల్లి మండలం సీతారాంపురంతండాకు చెందిన భాణావత్ బాలబుద్దునాయక్, భాణావత్ గోవిందనాయక్, మేరాజూత్ శ్రీనునాయక్, మూడావత్ వెంకటేశ్వర్లు, మేరాజూత్ బాబ్రీనాయక్, తెలంగాణంలోని నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వడ్త్యా రాజునాయక్‌లు ముఠాగా ఏర్పడి మూడు ఇన్నోవా కార్లు, ఒక జైలోకారు వినియోగిస్తూ కొన్ని నెలలుగా సూర్యాపేట, నల్లగొండ జిల్లాలోని హైవేలపై రాత్రి వేళ్లల్లో నిలిపి ఉంచిన వాహనాల డీజిల్ ట్యాంక్ మూతలు పగలగొట్టి చాకచక్యంగా స్క్రూలు తొలగించి, పైపు ద్వారా తమకార్లలో సిద్దంగా ఉంచుకున్న క్యాన్లలో నింపుకొని ఆంధ్ర, తెలంగాణలోని ఇతర ప్రాంతాల వారికి తక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ తంతు గత కొన్ని నెలలుగా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వీటిపై రెండు జిల్లాలో పలు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వారి అగడాలకు కళ్లెం వేసేందుకు ఎస్‌పి చందనాదీప్తి సిబ్బందికి గట్ట అదేశాలు ఇచ్చి నిఘా ఉండడంతో బుధవారం తెల్లవారుజామున మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ ఇరుగు రవికుమార్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా సదరు నిందితులు కార్లలో డిజిల్‌క్యాన్లతో పట్టుబడ్డారు.డిజిల్ సరఫరాపై ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో స్టేషన్‌కు తీసుకెళ్లి తమదైనరీతిలో విచారించడంతో అంతరాష్ట్ర డీజిల్ దొంగలు తామేనంటూ ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 6లక్షల నగదు, నాలుగు కార్లు, 700 లీటర్ల డీజిల్ స్వాధీనం చేసుకున్నారు.

### పరారీలో మరో నిందితుడు:

ఈ కేసులో మరో నిందితుడు దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామానికి చెందిన టాకునాయక్ అలియాస్ ఠాకూర్‌నాయక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులు కొట్టేసిన డీజిల్‌ను కొండ్రపోలు గ్రామంలో షాపు నిర్వహిస్తున్న టాకునాయక్ తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ ఉండేవాడని, గత కొన్ని నెలలుగా దాదాపు 1500 లీటర్ల డీజిల్ కొనుగోలు చేశారని, దానిని ఎక్కువ రేటుకు ఇతరులకు అమ్ముతూ టాకునాయక్ దొంగల ముఠాతో చేతులు కలిపాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితులిచ్చిన సమాచారంతో అతని షాప్‌పై దాడి చేసి 700 లీటర్ల డీజిల్ స్వాధీనపర్చుకున్నట్లు, నిందితుడు పోలీసులు చూసి పరారైనట్లు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు, రూరల్ సిఐ వీరబాబు, వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్, సిసిఎస్ హెడ్‌కానిస్టేబుల్ విష్ణుకుమార్‌లను ఎస్‌పి అభినందించారు.

# ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

అనంతగిరి ప్రభాతవార్త:

ఎమ్మార్వో కార్యాలయాన్ని కోదాడ ఆర్డీవో ఆర్.సూర్యనారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ధరణి ఫైల్‌ను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై స్థానిక ఎమ్మార్వో, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యలు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల ఓటరు జాబితా తయారీపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో రవికుమార్, సిబ్బంది ఉన్నారు.



# అంతర్ రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు



కొండమల్లేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనాల చోరికి పాల్పడుతున్న ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ధనుంజయ, ఎస్ఐ రామూర్తి తెలిపారు. సీఐ ధనుంజయ తెలిపిన వివరాల ప్రకారం అంతర్ రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగలు ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఫిబ్రవరి 28వ తేదీన కేశ్యతండాకు చెందిన రమావత్ లచ్చు తన ఇంటి ముందు పార్క్ చేసిన ఫ్యాషన్ ప్రో బైక్ కనిపించకపోవడంతో లచ్చు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రామూర్తి తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ రామూర్తి బుధవారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్ాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై అనుమానస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకుని విచారణ చేయగా మూడు ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు ఒప్పుకున్నారని అన్నారు. ద్విచక్ర వాహనాలను దొంగిలించినటు వంటి వ్యక్తులను చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేసిన ధనుంజయ , ఎస్ఐ రామూర్తి, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులను డీఎస్పీ గిరిబాబు అభినందించారు. వారితో పాటు ఐడీ పార్టీ హేమునాయక్, భాస్కర్, రైటర్ వెంకటేష్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని సంపూర్ణంగా నివారించాలి

## మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి

***గుర్రంపోడ్, మార్చి 06, ప్రభాతవార్త:***

గర్భిణీలు, బాలింతలు, శిశువులకు సరైన పోషకాహారం ఇచ్చి పోషకాహార లోపాన్ని సంపూర్ణంగా నివారించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణ్ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం గుర్రంపోడ్ మండలం శాఖాజీపురం గ్రామంలో కొండమల్లేపల్లి ప్రాజెక్ట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు, తల్లులకు పోషకాహారం గురించి వివరించారు. తల్లులందరు అందుబాటులో ఉన్న ఆకుకూరలను, పండ్లు, పప్పుదినుసులు తినాలని రోజు ఆహారంతో పాటు వేడిచేసిన నీళ్ళను ఎక్కువగా తీసుకోవాలని వివరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉదయ ఏసిడిపిఓ శాంతి, సూపర్వైజర్లు ప్రమీల, వరలక్ష్మి, అంగన్వాడీ



టీచర్లు అహల్య, నజీమా, శశికళ, నాగమణి, రేణుక, శాంతమ్మ, లలిత, నాగమణి, విజయ, అంగన్వాడీ కార్యకర్త అలివేలు, ఆశా కార్యకర్తలు శిల్ప, యాదమ్మ, వెలుగు సిసి పద్మ, గర్భిణీ, స్త్రీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేర్చుతుంది

### ది స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రావు

**హాలియా, మార్చి 06, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని కరస్పాండెంట్ చంద్రశేఖర్ రావు అన్నారు. దిస్టాండర్డ్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించిన 49వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన మాట్లాడారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థుల చేసిన నాట్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ గురుకుల ప్రవేశ పరీక్షకు కోచింగ్ ఇస్తూ తనకంటూ ఓ ప్రత్యేకంగా నిలిచిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించే ఒలంపియాడ్ పోటీ పరీక్షలో దిస్టాండర్డ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు అందుకోవడం మాకు ఎంతో గర్వకారణంగా



ఉందని అన్నారు. నవోదయ వంటి పోటీలకు విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శివాలయాలు





### మహాదేవపురం జాతరకు వేళాయే

***బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త***

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని శివాలయాలు బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్దం శేశారు. బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో గల అతి పురాతన ఆలయాలైన అక్కన్న మాదన్నలు నిర్మించిన శ్రీ ఉమామహేశ్వర ఆలయాలు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాల మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉత్సవాలను మరింత రెట్టింపుగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. గణపతి పూజ, స్వస్తి వాచనము, అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. శుక్రవారం రుద్రాభిషేకాలు, స్వామి వారి అలంకరణ అలాగే శ్రీ పార్వతీ అమ్మవారి అలంకరణ సాయంత్రం స్వామి వారి ఎదుర్కోలు అనంతరం శ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 9న శనివారం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామి వారి ఎదుర్కోల్లు అనంతరం శ్రీ వేణుగోపాల సా ్వమి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. సాయంత్రం శ్రీ వేణుగోపాల స్వామి వారి గరుడవాహన సేవలు నిర్వహిస్తారు. ఈ నెల 10 ఆదివారం తెల్లవారు జామున శ్రీ వేణుగోపాల స్వామి దివ్య విమాన రథోత్సవాన్ని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించనున్నారు. నాలుగు రోజులు నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలు అన్నదాన కార్యక్రమాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# ఇబ్రహీంపేట గ్రామంలో మెడికల్‌క క్యాంపు

***హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:***

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో బుధవారం రెండవ వార్డు కౌన్సిలర్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి అధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈసందర్ భంగా యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి ప్రజలు విషజ్వరాల భారీన పడి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం మెడికలన క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈమెడికల్ క్యాంపులో ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించడం, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న వారికి మెడిసిన్‌లను అందజేశారు.



# నారాయణపురంలో బేటీ బచావో..బేటీ పడావో..

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 6 ప్రభాతవార్త**

జిల్లా మహిళా శిశు సంక్షేమ వయో వృద్దుల శాఖ ఆద్వర్యంలో బేటి బచావో.. బేటీ పడావో కార్య క్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నారాయణ పురంలో లింగ సమానత్వం, మహిళల హక్కుల గురించి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార ్య క్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య, హెల్త్ సూపర్‌వైజర్ పుష్ప, శ్రీదేవి, నిర్మల, భార్గవి, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.

# కుక్కల దాడిలో 20 గొర్రె పొట్టేలు మృతి

***గుర్రంపోడ్, మార్చి 06, ప్రభాతవార్త:***



గుర్రంపోడ్ మండల పరిధిలో సుల్తాన్‌పురం గ్రామంలో మంగళవారం రాత్రి మృగశిర సత్యనారాయణకు చెందిన గొర్రెల మందపై వీధి కుక్కల దాడి చేయడంతో 20 గొర్రె పొట్టేలు మృతి చెందాయి. ఇంటి ఆవరణలో పాకలో గల గొర్రెలపై వీధి కుక్కలు దాడి చేయగా మరో 20 గొర్రెలు మృతి చెందగా 20 పొట్టేలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ గొర్రె పొట్టేలు కూడా బతికే పరిస్థితులు లేవు. సుమారు నాలుగు లక్షల రూపాయలు నష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపారు. సంఘటన స్థలాన్ని మండల వైద్య అధికారి అశోక్ పరిశీలించారు.

# బస్సు రాకపై గ్రామస్థుల హర్షం

***హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:***



హాలియా నుంచి యాచారం మీదుగా నల్లగొండకు వెళ్లే బస్సు పునరుద్దరించడం పట్ల అనుముల మండలంలోని మారేపల్లి యాచారం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బస్సుకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ చాలా కాలంగా ఈరూట్‌లో బస్సు బంద్ కావడంతో గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవడంతో సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి దృష్టికి తీసకెళ్లగా అర్‌టీసీ అధికారులతో మాట్లాడి బస్సును పునరుద్దరణ చేసినట్లు తెలిపారు. బస్సు రావడం పట్ల ముఖ్యంగా మహిళలు ఉచిత ప్రయాణం ఉండడంతోసంతోషంగా ఉన్నారు.

# అంత్యక్రియల అనంతరం భోజనాలు పంపించిన బుసిరెడ్డి పౌండషన్

***హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:***



అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన గడ్డమీద గోపమ్మ(80) మృతి చెందగా, కుటుంబం అర్ధిక ఇబ్బంది ఉన్నందున విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బుధవారం అంత్యక్రియల అనంతరం భోజనాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్ధికంగా ఇబ్బందిపడే నిరుపేద కుటుంబానికి బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అహంబ్రహ్మోస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నట్లు తలిపారు. సహాయం కోసం 9581742356 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

మార్చి 16వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యామ్ సుందర్ పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలోని కోర్టు హాల్లో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాలి శ్రీనివాస్ నాయుడు అధ్యక్షతన న్యాయవాదులు, పోలీసు అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి పలు సూచనలు చేశారు. సివిల్ కేసులతో పాటు రాజీపడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, బ్యాంక్ సంబంధిత కేసులు ఎక్కువగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించకుంటే కక్షిదారులకు సత్వర న్యాయంతో పాటు సమయం డబ్బు ఆధా కావడంతో పాటు ఇరు పార్టీలు విజయం సాధించినట్లే అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి



శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, మంద వెంకటేశ్వర్లు, నాళం రాజన్న, ఉయ్యాల నరసయ్య, కోదండ పాణి, చిలుకూరు, కోదాడ, మునగాల, నడిగూడెం, అనంతగిరి మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా ఎల్‌ఆర్ఎస్ రెగ్యులర్ చేయాలి

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారుడికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా రెగ్యురలైజ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా ఖమ్మం క్రాస్ రోడ్డు వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25.44లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం రూ.లక్ష చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని,



లేకుంటే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, ఎల్‌ఆర్ఎస్ బాధితులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి

**నడిగూడెం,మార్చి06, ప్రభాతవార్త :**



వేసవిలో సాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా నివారణలో భాగంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ఇమామ్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో నీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీఉకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీరు సక్రమ సరఫరాకు అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఏ గ్రామంలో నీరు అందడం లేదో ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. భూగర్భనీటిమట్టం తగ్గుతుండడంతో త్రాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉన్నందున అదిగమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చెడిపోయిన చేతిపంపులను మరమ్మత్తులు జరిపించాలని అన్నారు. కొత్తగా చేతిపంపులు మంజూరు అయితే వెంటనే నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఏఈలు ఇర్ఫాన్, అనిల్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బేడెంబావి పూడికతీత పనులు ప్రారంభం

**చిలుకూరు,మార్చి06, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని బేజెనగర్ కాలనీలో త్రాగునీటి సమస్య ఏర్పడడంతో ఎంపీటీసీ వట్టెపల్లి కళ్యాణి కోటేష్‌లు, ఎంపీడీవో గిరిబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి శమ్రోదీన్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి బుధవారం బెడేంబావి పూడిక తీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సాగర్‌లో నీరు లేక భూగర్భజలాలు అట్టడుగుకు పోవడం వలన బేజేనగర్ కాలనీ ప్రజలు నీరు వృధా చేయకుండా సమయపాలన పాటించి వాడుకోవాలని కోరారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**చిలుకూరు,మార్చి06, ప్రభాతవార్త :**



విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చిలుకూరు ఎస్సై రాంబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు అయోధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ విద్యార్థిని, విద్యార్థు లకు పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. సమాజంలో చదువుతోనే మంచి గుర్తింపు లభిస్తుందని విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు షేక్ షరీఫ్, జానిపాషా, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన పీఏసీఎస్ చైర్మన్

**నడిగూడెం,మార్చి06, ప్రభాతవార్త :**

నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహాకార సంఘ నూతన చైర్మన్ కొల్లు రామారావు బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా మంత్రిని కలిసి పలు సమస్యలపై చర్చించారు. సహాకార సంఘ అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు. స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్, ప్రసాద్, మల్లేష్‌యాదవ్, పాల్గొన్నారు.






## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**నడిగూడెం,మార్చి06, ప్రభాతవార్త :**





మండలంలోని రామాపురం రెవెన్యూ పరిధిలో 190 సర్వే నెంబర్‌లో అక్రమంగా మట్టిని తవ్వి టిప్పర్‌లలో తరలించుకుపోతున్న సమాచారం తెలుసుకుని రెవెన్యూ, పోలీసు శాఖ సిబ్బంది బుధవారం పట్టుకున్నారు. నాలుగు టిప్పర్‌లలో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. మునగాల వైపు తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. తహసిల్దార్ హేమమాలిని, ఆర్ఐ గోపాలకృష్ణ, తదితరులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌లను పట్టుకున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**నడిగూడెం,మార్చి06, ప్రభాతవార్త :**



మండలంలోని రత్నవరం, తెల్లబెల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు ఎం.గోపి మాట్లాడుతూ .. కుటుంబసభ్యుల ఆరోగ్యం, అవసరాల నిమిత్తం అర ఎకరంలో ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలన్నారు. సహజ సిద్ధ పద్దతులతో తెగుళ్ళను నివారించవచ్చునని అన్నారు. నేల సారం పెరగాలంటే పచ్చిరొట్ట సాగుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవర్ధన్‌రెడ్డి, రామారావు, శ్రీనివాస్, బుజంగరావు, బాబురావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం కోసం మంత్రికి వినతి

**చిలుకూరు,మార్చి06, ప్రభాతవార్త :**



చిలుకూరు మండలంలోని ఆర్లగూడెం, కొండాపురం, ఎన్‌ఎస్‌పీ కాలువ పైనుండి నూతన వంతెన బ్రిడ్మి నిర్మించాలని కోరుతూ బేతవోలు మాజీ సర్పంచ్ వట్టికూటి నాగయ్య, సీపీయం నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర్లు బుధవారం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే కోదాడ నుండి కొండాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాంచాలని మంత్రిని కోరినట్లు వాళ్ళు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తల కృషి ఎంతో ఉంది :ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ శక్తివంతం**

**వంచన లేకుండా కృషి చేయాలి**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పిసిసి సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి**

**దేవరకొండ, మార్చి 06, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేశారని కుందురు జానారెడ్డి తనయుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పిసిసి సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పిపిఆర్ ఫంక్షన్‌హాల్‌లో యువజన కాంగ్రెస్ యువ సమ్మేళనం నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ తన తండ్రి దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త నుండి నాయకులు వరకు సత్సంబదాలు ఉన్నాయని తెలిపారు. ఆయన కార్యకర్తలను ఆదుకొని అత్యవసర పరిస్థితుల్లో అభయహస్తం అందించారని తెలిపారు. బాలునాయక్ లాంటి వ్యక్తిని తయారు చేసింది జానారెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అభ్యర్థి ఎవరైనా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు, ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను గౌరవిస్తూ తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి మెజార్టీ 5లక్షలు ఉండాలని తెలిపారు. జానారెడ్డి అంటేనే కాంగ్రెస్ అని అన్నారు. ఆయన మేధస్సు కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు ఆయన విష్యరికంలో ఎదిగిన ప్రతి కార్యకర్త నేడు ఉన్నత స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. జానారెడ్డి లాంటి వ్యక్తి నల్లగొండ జిల్లాకు ఉండడం మనందరి అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ ఇంచార్జి కోర్ర రామ్‌సింగ్‌నాయక్, పరిశీలకులు అరుణ్ మీర్జా, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌరీ రాజా రమేష్ యాదవ్, చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ఎంఎస్ సిరాజ్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహా, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బిక్కునాయక్, దేవేందర్ నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మి, మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి, నాగరాజు, సుర్జిత్ యాదవ్, అంబేద్కర్, రమేష్, వివిఆర్, సేవ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీ జ్ఞాన సరస్వతి దేవి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం

*నల్గొండ అర్బన్,మార్చి6, ప్రభాతవార్త:-*



నల్గొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్డులో గల సాయినగర్‌కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఘనంగా శ్రీశ్రీ జ్ఞానసరస్వతి దేవి,భవాని రామలింగేశ్వరస్వామి, నందీశ్వర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు బుర్రి భూపతిరెడ్డి, సుశీలదేవి,విడియోల శ్రీనివాస్,కళావతి, వైస్ చైర్మన్ జి.సుదర్శన్ రెడ్డి, సిరిగిరి శ్రీనివాస్‌రెడ్డి, కోటిరెడ్డి, కమిటి సభ్యులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుంభదృష్టి అభిషేకము,పూర్ణాహుతి,శాంతి కళ్యాణం నిర్వహించారు.

# ప్రజలను దోచుకునేందుకేనా ఎల్ఆర్ఎస్ పథకం

**ఉచితంగా అమలు చేస్తామని ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఎల్ఆర్ఎస్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 20వేల కోట్ల వసూలుకు సిద్దపడ్డారు**

**ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి**

**బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

*దేవరకొండ, మార్చి 06, ప్రభాతవార్త:*

లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చిన విధంగా ఉచితంగా అమలు చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం పేరుతో 25లక్షల మందికి పైగా దరఖాస్తుదారుల నుంచి రూ. 20వేల కోట్ల వరకు ప్రజల సొమ్మును దోచుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నాయకులు ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టవద్దని, తాము అదికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా అమలు చేస్తామని మాట్లాడిన మాటలు మర్చి పోయారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా 420



హామీలు ఇచ్చారని బిఆర్ఎస్ అమలు చేసిన పథకాలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లు రెగ్యులరైజేషన్ చేయాలని రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, ఎంపిపి వంగాల ప్రతాపరెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి రాజినేని వెంకటేశ్వర్‌రావు, దస్రు నాయక్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముక్క మల్ల బాలయ్య, ఉజ్జిని విద్యాసాగర్ రావు, కేసాని లింగారెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, మాధవరం జనార్ధన్‌రావు, భగవంతు రావు, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రానిస్తేనే సమాజాభివృద్ధి

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



మహిళలు న్ని రంగాల్లో రాణిస్తేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ ఎల్ఐసీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ భాను కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ముందస్తుగా ఎల్ఐసి ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం మహిళ ఉద్యోగులను, ఏజెంట్లను శాలువా, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ సంజీవయ్య, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ శంకర్, కన్నయ్య, మహిళా కార్యదర్శి సువర్ణ రాణి, శ్యాంబాబు, రామారావు, రమేష్, సైదా, బాలకృష్ణ, సొందుమియా, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** రైతు నేస్తం కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు తెలిపారు. బుధవారం రాష్ట్రంలోని 110 రైతు వేదికలలో రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ గ్రామ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, తహసిల్దార్ మహేందర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శిరీష, ఎంపీఓ నరేష్, స్పెషల్ ఆఫీసర్ రాములు, ఏడిఏ వేణుగోపాల్, పశుసంవర్ధక అధికారి జానయ్య, ఎస్ఐ రవీందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 6 ప్రభాతవార్త*

రాచకొండలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణ అధికారి చిట్టేడి వెంకట్‌రెడ్డి పర్య వేక్షించారు. మహా శివరాత్రి శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వహించే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కాగా ఆలయాన్ని ఎస్ఐ జగన్, చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ, పోలీసు సిబ్బంది సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ప్రాచీన శివాలయంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రత్యేక పూజలు..**

సంస్థాన్‌నారాయణపురంలోని ప్రాచీన శివాలయంలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్వాయి శ్రవంతిరెడ్డిలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఆలయ ప్రతినిధులు పాలకుర్ల గిరి, అర్చకులు తదితరులున్నారు.

# మహాశివరాత్రికి ప్రత్యేక బస్సు సౌకర్యం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

మహా శివరాత్రి సందర్భంగా మేళ్ల చెరువు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానానికి కోదాడ డిపో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ డి.శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ నుండి మేళ్లచెరువుకు 25 బస్సులు, హుజూర్‌నగర్ నుండి మేళ్ల చెరువుకు 8 బస్సులు తిరుగతాయి. మహిళా ప్రయాణికులు ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ తీసుకొని ప్రయాణించవచ్చాన్నారు.

# అన్నదాన ప్రసాద భవనం ప్రారంభోత్సవం

*బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో అన్న ప్రసాద భవనంకు హైద్రాబాద్‌కు చెందిన లింగ ఉషారాణి శ్రీనివాసరావు దంపతులు రూ.25 లక్షలతో నిర్మాణం చేపట్టగా బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు, కసిరెడ్డి వెంకటరెడ్డి, వెల్లంకి విజయ భాస్కర్‌రెడ్డి, జిట్టా సుధాకర్, సోము రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, ఆలయ అర్చకులు శ్రీనాధచార్యులు, ఎలమంచి పవన్ శర్మ, యాకరి యాదగిరి, మంద లక్ష్మీనారాయణ, మడుపు రాకేష్, పూస కృష్ణ, కోడం స్వామి, సాంబ లక్ష్మయ్య, బూరుగుపల్లి రాజు సాగర్ తదితరులున్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

....అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత

**చండూరు రూరల్,6మార్చి,ప్రభాతవార్త:**

మహిళలు అన్ని రంగాలో ముందుండాలని,పురుషులతో సమానంగా అన్ని అధికారాలు కలిగి ఉండాలని అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత అన్నారు. బుధవారం కస్తాల గ్రామంలో నిర్వహించిన బేటి బచావో,బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు స్వతహాగా అన్ని నిర్ణయాలు తీసుకుని, ముందు నడవాలని, అన్ని రంగాలలో రాణించాలన్నారు.నేటి కాలంలో మహిళలు తమకుతాము స్వశక్తిపై నిలుస్తూ పలు రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారని, అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకుసాగాలని




అన్నారు.మహిళ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెలుగు అనిల్,అంగన్వాడీ టీచర్లు కళ్యాణి ,పద్మ,నాగమణి, గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# సాయి దేవాలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

**చింతపల్లి,6మార్చి,ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి దేవాలయానిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి సాయి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం అగిరి శ్రీనివాస్ జ్యోతి గృహంలో తేనేటి విందు స్వీకరించారు. వారి వెంట ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ నిరంజన్,ఆమనగల్ మండల వైస్ ఎంపిపి అనంతరెడ్డి,ఎంపిటిసి కుమార్, టిఆర్ఎస్ నాయకులు అనిల్,అగిరి రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా క్లీనిక్ వారంలో రెండు రోజులు

...డాక్టర్ శ్రీదేవి

**చింతపల్లి,6మార్చి,ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గత ఏడాది ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.ప్రతి మంగళవారం మహిళలకు ఉచిత వైద్య సేవలు, పరీక్షలతోపాటు మందులు పంపిణి, వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉండటం తెలిసిందే.అయితే



మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వారంలో రెండు రోజులు ఈ క్లీనిక్‌లు అందుబాటులో ఉంచనుంది.ప్రతి మంగళ ,గురు వారాలు ఆరోగ్య మహిళా క్లీనిక్‌లు చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రఘువీర్‌రెడ్డి

**చింతపల్లి,6మార్చి,ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి సాయిబాబా దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజి మంత్రి తనయుడు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి బుధవారం సాయిబాబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.దేవరకొండలో యువజన కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌కు వెళుతూ మార్గ మద్యలో సాయి నాథుడిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించి,సాయి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి , గోవిందు యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రవి,సిద్దిక్ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# రక్తదానం మహాదానం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

**చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త**



రక్తదానం మహాదానమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆయాన్ష్ భార్గవ్ సేవ్ ట్రస్టు ఆధ్వర్యంలో అప్పిడి శ్రీకాంత్‌రెడ్డి జన్మదినం సందర భంగా బుధవారం స్థానిక ఎఎంఆర్.షాదీఖానాలో ఏర్పాటు చేసిన 5వ మహా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఆయాన్ష్ సేవా ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ట్రస్టు నిర్వాహకులకు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు బోదుల మురళి, అప్పిడి శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.




# రేషన్ షాపులో ప్లాస్టిక్ బియ్యం

**చండూరు,6మార్చి,ప్రభాతవార్త:**



ఈ నెల ఇచ్చిన రేషన్ షాపులో ప్లాస్టిక్ బియ్యం వచ్చినట్లు లక్కినేని గూడెం గ్రామానికి చెందిన ఆవుల సత్తమ్మ అనే మహిళ తెలిపింది.పూర్తి వివరాల్లోకి వెళితే చండూరు పట్టణంలో గల ఓ రేషన్ షాపు నుండి ఓ మహిళ బియ్యం తీసుకెళ్లగా, ఇంటికి వెళ్లిన తరువాత అన్నం వండటానికి ముందుకు బియ్యం గాలిస్తే కొన్ని బియ్యం పైకి తేలినట్లు తెలిపింది.ఈ బియ్యం రెండు ముక్కలు చేసినా కావడం లేదని తెలిపింది.ఆమె వెంటనే వాటిని ప్లాస్టిక్ అని గుర్తించి చుట్టపక్కలవారికి తెలిపింది.ఆ వీధివారంతా అవి ప్లాస్టిక్ బియ్యం అని తెలిపారు.సంబందిత అధికారులు స్పందించి ఇలాంటి బియ్యం రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్టు వారు తెలిపారు.

# బెల్టు షాపుల నిర్మూలనపై యరగండ్లపల్లి గ్రామస్తుల తీర్మానం

**మర్రిగూడ,6మార్చి,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలం యరగండ్ల పల్లి గ్రామంలో బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు బెల్టు షాపుల నిర్మూలన కమిటీలు వేశారు.గ్రామంలో మద్యం,గుడుంబా అమ్మినవారిపై కఠిన చర్యలు తప్పవని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తులు తీర్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాదాసు శ్రీనివాస్, కాకులవరం అశోక్‌రెడ్డి,కాకులవరం నరేందర్‌రెడ్డి, జమ్ముల వెంకటేష్ గౌడ్, వనపర్తి యాదయ్య, సిలివేరు యాదయ్య,నక్కరగోని మల్లయ్య, అవంచల వెంకటేష్,మైలారం అంజయ్య తుమ్మలపల్లి యాదగిరి, గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు ఉప్పునూతల సుగుణమ్మ, కుక్కడపు జయమ్మ, బొజ్జ రమ్య,సరళ,ఉప్పునూతుల జ్యోతి,ఉప్పునూతుల సైదమ్మ,అందుగుల రజిత,గ్రామ పెద్దలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

...ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి

**మర్రిగూడ,6మార్చి,ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు.బుధవారం మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు విద్యవైద్య,ఇంజనీరింగ్ తదితర విభాగాలలో అభివృద్ధి చెందడమే కాకుండా రాజకీయాలలో ముందడుగు వేయాలని కోరారు.అనంతరం ఆయన సమక్షంలో మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో,డిటి తారక్ రామన్,డాక్టర్ రుబీనా,సిడిపివో లావణ్య కుమారి,ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద,పద్మ, మండలంలోని అంగన్వాడీ టీచర్లు,హెల్పర్స్ పాల్గొన్నారు.



# ఆర్టీకి కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త**

ఆర్టీసి బస్టాండ్‌లో ఔట్ సోర్సింగ్ కింద పనిచేసే కార్మికులకు బాలాజీ షాపింగ్ మాల్ నిర్వాహకులు ఏకరూప దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి ఆర్టీసి డిపోల్లో ఔట్ సోర్సింగ్ కింద స్వీపర్లు, పారిశుద్య కార్మికులకుగా పనిచేస్తున్న వారికి బాలాజీ షాపింగ్ మాల్ నిర్వాహకులు ఏకరూప దుస్తులను సమకూర్చారు. ఈ సందర్భంగా ఆర్టీసి కంట్రోల్ ఆనంద్‌రావు మాల్ నిర్వాహకుడు కృష్ణారాం చౌదరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్



బి.రామచంద్రం, ఎ.శ్రీనివాస్, పి.యాదయ్య, శ్రీను, సుగుణమ్మ, లక్ష్మమ్మ, పారిజాత, సంతోష తదితరులున్నారు.

# వ్యవసాయ కూలీలకు భీమా కల్పించాలి

### వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

**చిట్యాల రూరల్, మార్చి ౦6, ప్రభాతవార్త:** వ్యవసాయ కూలీలందరికీ భీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివారులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు ఆయన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి వెళ్లి సభ్యత్వాలు అందజేశారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతంలో ముఖ అధారిత హాజరు వేయాలని విధానాన్ని ఎత్తి వేయాలని, కూలీలకు రూ.లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు కూలీలకు ప్రతి ఏడాదికి రూ. 12వేలు, ఇళ్ళులేని ప్రతి కుటుంబానికి 120 గజాల ఇంటి స్థలంతోపాటు రూ. 6లక్షల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన



హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు, గ్రామ అధ్యక్షురాఉ పులిపెల్లి లలిత, ప్రధాన కార్యదర్శి సిరిపంగి కవిత, నాయకులు నూనె పద్మ, బుర్రి శేఖర్‌రెడ్డి, నర్రా అలివేలు, వనం అండాలు, బుర్రి లక్ష్మయ్య, రెమిడాల ముత్యాలు, దూదిగామ సాలమ్మ, బెల్లపు పద్మ, జ్వాలా పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు

### ....కలెక్టర్

పెన్‌పహాడ్,6మార్చి,ప్రభాతవార్త:



వ్యవసాయ రైతులు పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికవద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ను పరిశీలించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం 26 రకాల పంటలు పండించడానికి సాంకేతిక ఆధునిక పరిజ్ఞానంతో నేరుగా రైతులతో మాట్లాడేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు, ఈ కార్యక్రమంలో 110 రైతు వేదికలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.రైతు భీమాతోపాటు పంట బీమా ప్రవేశ పెట్టడం జరిగిందని రైతులను రాజును చేయడమే ఈ రైతు నేస్తం అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ సూర్యాపేట జిల్లాలో పెన్‌పహాడ్, తిరుమలగిరి మండలం వర్ధమాన్‌కోట, కోదాడ మండలం కాపుగల్లు, పాలకీడు మండలం గుడిగుంటపాలెంలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.రైతులు ప్రతి మంగళవారం జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్య, డిఏఒ శ్రీధర్‌రెడ్డి,ఏడిఏ వేణుగోపాల్, వెటర్నరీ ఏడి జానయ్య,మండల ప్రత్యేక అధికారి రాములు, హార్టీకల్చర్ అధికారి జగన్, తహాసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపివో నరేష్,ఎస్ఐ రవీందర్, ఎపిఎం అజయ్,ఆయా మండలాల ఎంఏఒలు కృష్ణ సందీప్,దివ్య, దినకర్, ఏఈవోలు సంద్య,మనోజ్, గోపి,సుష్మ,రేణుక ,మండలంలోని వివిధ గ్రామాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటుపై అవగాహన పెంచుకోండి

### -స్వీప్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్

ప్రభాతవార్త, సూర్యాపేట:

ఓటును సరిగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్యం బలపడుతుందని జిల్లా స్వీప్ నోడల్ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్ అన్నారు. బుధవారం స్థానిక స్పందన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల క్యాంపస్ అంబాసిడర్లు ఏర్పాటు చేసిన సమావేశం, ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలేజీలో ప్రతి విద్యార్థిని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జరిగినటువంటి ర్యాలీలో దాదాపు 500 మంది దాకా పాల్గొనడం జరిగింది. స్పందన కాలేజీకి చెందిన విద్యార్థులు ర్యాలీలో పాల్గొని ఓటు హక్కుపై అవగాహన కల్పించడం కోసం లాకారుల ద్వారా బ్యానర్ల ద్వారా పట్టణంలోని మహాత్మా గాంధీ రోడ్డులో బస్టాండ్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరు ర్యాలీ చేశారు. దీనిలో ఓటు అవగాహనపై నినాదాలు చేశారు. విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రతి ఒక్కరూ వారి కృషిని వారు చేస్తున్న అవగాహన కార్యక్రమాలను అధికారులు అభినందించారు. ఈ




కార్యక్రమంలో స్పందన కాలేజీకి చెందిన వేణు క్యాంపస్ అంబాసిడర్లు అయిన ఉదయ్ కుమార్ దోహన్, కాలేజీ లెక్చరర్లు పాల్గొని విజయవంతం చేశారు.

# రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు వేదికకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేయడం జరిగింది. రాష్ట్రంలో 110 నియోజకవర్గాలలో ఈ వీడియో కాన్ఫరెన్స్ సిస్టం బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కోదాడ నియోజకవర్గంలో కోదాడ మండలం కాపుగల్లు రైతు వేదికలో రైతులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని పరిశోధన కేంద్రాల నుంచి నేరుగా అందించాలనే ఉద్దేశంతోటి ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ని మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నోడల్ అధికారి కిషన్, కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజగోపాల్‌రావు, మండల ఎంపీపీ మల్లెల రాణి, కోదాడ వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్, కోదాడ ఎంపీడీవో సుబ్బారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, సహకార సంఘం చైర్మన్‌లు ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరి సూర్యం, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, అని మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, రేపూరి వెంకటాచారి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.






# రేషన్ బియ్యం పట్టివేత

చిట్యాల రూరల్, మార్చి 06, ప్రభాతవార్త:



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యంను బుధవారం సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. వెలిమినేడు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో 5 క్వింటాళ్ల రేషన్ బియ్యంను ఆటోలో తరలిస్తున్నట్లు గుర్తించి పట్టకున్నట్లు సివిల్ సప్లై అధికారి లింగస్వామి తెలిపారు. భానోత్ శంకర్ అనే వ్యక్తి చుట్టుప్రక్కల గ్రామాల్లో రేషన్ లబ్దిదారుల నుండి సేకరించిన బియ్యాన్ని కొనుగోలు చేసి కోళ్ళ ఫారాలకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహిద్దాం

చిట్యాల రూరల్, మార్చి 06, ప్రభాతవార్త:




ఆడబిడ్డ భారంగా భావించే సమాజ దృష్టి కోణాన్ని మార్చాలని, వారిని అన్ని రంగాల్లో ఎదిగేలా ప్రోత్సహించడమే అందుకు ఏకైక మార్గమని ఐడిడిఎస్ సూపర్వైజర్‌లు రోజా, పారిజాత అన్నారు. ఈనెల 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలంలోని వట్టిమర్తి పెద్దకాపర్తి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం మహిళా సాధికారత, బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాలపై మహిళలకు, చిన్నారులకు ఆయా గ్రామాల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లల పుట్టుకను అడ్డుకోరాదని, వారిని ఎదగనిద్దామని రక్షిద్దామని, చదివిద్దామని బాల్య వివాహాలు చేయవద్దని అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సరితా రాణి, వైద్యురాలు స్రవంతి, ఏఎన్ఎం నాగరాణి, అంగన్వాడీ టీచర్లు ఇందిరా, అరుణ, సుజాత, గీత, కవిత, ఆశా కార్యకర్త రజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తుల స్వీకరణ

మునగాల ప్రభాతవార్త:




మండల ప్రజా పరిషత్ కార్యాలయం మునగాల యందు ప్రజాపాలన సేవా కేంద్రం నందు గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకములకు డేటా మ్యాచింగ్ కానీ వారి నుండి దరఖాస్తులు మండల పరిషత్ అధ్యక్షులు యలక బిందు నరేందర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.రమేష్ దీన్ దయాళ్, మండల తహసిల్దార్ వి.ఆంజనేయులు స్వీకరించారు.

# నల్లగొండ వార్త

# ఇంటిగ్రేడేట్ మార్కెట్ గోడౌన్‌లో..గోల్మాల్

-తూకం వేయకుండానే డీలర్లకు రేషన్ బియ్యం సరఫరా

-డీలర్‌కు ప్రతి నెల రెండు నుండి మూడు క్వింటాళ్ల బియ్యం లోటు

-బియ్యం తక్కువ రాడంతో లబోదిబో మంటున్న డీలర్లు

-ప్రతి నెల మిగులు బియయం గోదాంలో ఉన్నట్లా..లేనట్లా...?

**తుంగతుర్తి, మార్చి 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఇంటిగ్రేటేడ్ మార్కెట్ గోడౌన్‌లో ప్రతినెల బియ్యం గోడౌన్ నుండి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి 101రేషన్ షాపులకు పీడీఎస్ బియ్యం సంబంధిత కాంట్రాక్టర్ డీసీఎంలలో ఆయా గ్రామాలకు తరలిస్తున్నారు. అయితే గోడౌన్ నుండి బియ్యం సంబంధిత గ్రామానికి ఎగుమతి చేసేటప్పుడు బియ్యాన్ని తూకం వేసి పంపించాలి. కానీ అవేమి లేకుండా సంబంధిత గోడౌన్ ఇంచార్జి బస్తాల లెక్కలు వేసి సంబంధించిన డీలరుకు పంపిస్తున్నాడు. అయితే అటి బియ్యం బస్తా వాస్తవంగా 50కెజీల 500గ్రాములు ఉండవలసి ఉండగా 48కిలోల నుండి 49కిలోల వరకే బియ్యం బసా ఉండటంతో ప్రతి బస్తాలో రెండు కిలోలు పైగా తక్కువ రావడంతో తమకు వచ్చిన 400బస్తాల్లో బస్తాకు రెండు కిలోల చొప్పున తగ్గితే, రెండు క్వింటాళ్లకు పైగా బియ్యం తక్కువగా వస్తుందని డీలర్లు లబోదిబోమంటున్నారు. తమ రేషన్ దుకాణానికి బియ్యం ఎగుమతి చేసేటప్పుడు తప్పనిసరిగా తూకం వేసి పంపించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న గోడౌన్ ఇంచార్జి తమరు ఖాతరు చేయకుండా బస్తాల లెక్కన వేస్తున్నాడని పలువురు డీలర్లు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. తమకు తూకం వేసిన అనంతరం బియ్యం బసాలు వేయాలని చెపుతున్న గోడౌన్ ఇంచార్జి పట్టించుకోవడం లేదని, దీంతో ప్రతి నెల తమకు 2 నుండి 3 క్వింటాళ్ల బియ్యం తక్కువ వస్తుందని అంటున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు మిగిలిన బియ్యం ఎక క్కడ అని తమను ప్రశ్నిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని వాపోతున్నారు. తాము ఎన్నిసార్లు ఇన్‌చార్జికి మొరపెట్టుకున్న తమ మాటలను బేఖాతరు చేస్తూ తక్కువ బియ్యాన్ని పంపుతున్నాడని డీలర్లు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా ఒక షాప్‌కు రెండు నుండి మూడు క్వింటాళ్ల బియ్యం తరుగు వస్తుందని 100షాపులకు లెక్క చేస్తే దాదాపుగా



170క్వింటాళ్లకు పైగా బియ్యం తక్కువ పంపుతున్నారని మిగిలిన అట్టి బియ్యాన్ని అధికారులు, సిబ్బంది ఏం చేస్తున్నారని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి బియ్యాన్ని గోడౌన్ ఇంచార్జి సంబంధిత వ్యక్తులతో కలిసి నల్ల బజారుకు తరలిస్తున్నారని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ తతంగం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతుందని ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇవన్నీ జరుగుతున్న సంబంధిత అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. బియ్యాన్ని సంబంధిత డీలర్లకు గోడౌన్ నుండి పంపేటప్పుడు తప్పనిసరిగా తూకం వేసి పంపించాలని సంబంధిత గ్రామ డీలర్లు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి రేషన్ దుకాణాన్నికి బియ్యాన్ని తూకం వేసి పంపించాలని, ప్రభుత్వ బియ్యంకు గండి కొడుతున్న అధికారులు, సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్లు, ప్రజలు కోరుతున్నారు.

### పౌరసరఫరాల డీఎం వివరణ.....

పై విషయంపై డీఎంను వివరణ కోరగా తాను రెండు నెలల క్రితమే జిల్లాకు వచ్చానని ఈ విషయంపై త్వరలో కూడా ఇంచార్జితో కలిసి తప్పనిసరిగా తూకం వేసిన అనంతరం రేషన్ బియ్యాన్ని సంబంధిత రేషన్ డీలర్లకు పంపించడం కోసం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. త్వరలో గోడౌన్‌కు వచ్చి సిబ్బందికి సూచనలు చేయనున్నట్లు తెలిపారు.

## మోత్కూరు పురపాలికను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం



-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మోత్కూర్,మార్చి06, ప్రభాతవార్త :** మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించంతోపాటు అన్ని విధాలుగా సహకరించి, అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం భువనగిరిలోని వివేరా హోటల్లఓ మోత్కూర్ పురపాలిక అధ్యక్షురాలు గుర్రం కవిత లక్ష్మీనర సింహారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, తమ కౌన్సిలర్‌లతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంఓలు తెలిపారు. తను పురపాలిక చైర్ పర్సన్ అయ్యేందుకు సహకరించినందుకు మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనరసింహ రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, కౌన్సిలర్లు కూరేళ్ళ కుమారస్వామి, కారు పోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజలను దోచుకునేందుకేనా ఎల్ఆర్ఎస్

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



**మునుగోడు, 6మార్చి, ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్‌కోసం ధరఖాస్తు చేసుకున్న 25.44 లక్షలమందిపై 20 వేల కోట్ల భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మునుగోడు మాజి శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం మునుగోడు నియోజకవర్గకేంద్రంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మెయిన్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పేరిట లక్షల మందినుండి వేల కోట్ల రూపాయలను వసూలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితం అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి రాగనే ప్రజలను పీడిస్తుందని మండిపడ్డారు. అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని, ఎలాంటి చార్జీలు లేకుండా ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు అమలు చేయాలని, లేకుంటే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉధ్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి, ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న, జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, పాశం సురేందర్‌రెడ్డి జంగరెడ్డి, కత్తుల లక్ష్మయ్య, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, పోలగోని సైదులు, బొజ్జ శ్రీను, ఏడుకొండ శ్రీను, బోయపర్తి సురేందర్, పాలకూరి రాము, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు ,ఎల్ఆర్ఎస్ బాధితులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

**మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త :** వ్యవసాయం, వ్యవసాయానుబంధరంగాలలో నూతనంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అధునీక సాంకేతికతను వినియోగించుకొని వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సలహాలు అందించే రైతు నేస్తం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 110 రైతు వేదికలను దృశ్యశ్రావణ విధానంతో అధునీక సాంకేతికను అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా ఏర్పాటుచేసిన రైతు నేస్తం కేంద్రాలను బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ శ్రావణ దృశ్య సమావేశం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్‌గా రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుబంధం చేసే ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు నూతన వంగడాల ఎంపిక, నూతన సాగు పద్ధతులతో పాటు చీడపీడల నివారణ, తెగుళ్ల నిరోధం, పంట దిగుబడి మార్కెటింగ్



తదితర అశాలను అనుభవం ఉన్న అదర్శ రైతుల అభిప్రాయాలతో సహా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ చెన్నయ్య, ఎడిఎ పోరెడ్డి నాగమణి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వ్యవసాయాధికారులు గుర్రం సరిత, మేకల రుషీంద్రమణి, అర్చన, బొల్లెపాక కళ్యాణ్‌చక్రవర్తి, ధీరావత్ సైదానాయక్, ఎఇఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పేరుతో 20వేల కోట్ల దోపిడికి కాంగ్రెస్ కుట్ర

జెడ్పిచైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



**నల్గొండ అర్బన్, మార్చి6, ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్ పేరుతో 20వేల కోట్ల దోపిడికి కాంగ్రెస్ కుట్ర పన్నిందని జెడ్పి చైర్మన్ బండారు నరేందర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిలు ఎద్దేవా చేశారు. గతంలో ఎల్ఆర్ఎస్‌పై రాష్ట్రఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన మాటలు వట్టి మాటలయ్యాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముచ్చట ఉత్త ముచ్చటేనని వారు చెప్పిన మాటలకు చేసే పనులకు పొంతనలేదని వారు అన్నారు. లే అవుట్ల క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బారుకు వెళ్లడమే తెలిసిన మంత్రి కోమటిరెడ్డి గతంలో ఎల్ఆర్ఎస్‌పై కోర్టుకువెళ్లారని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్ల దోపిడికి కుట్రచేస్తే ఎక్కడికిపోతాడో చెప్పాలని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి రాగానే సామాన్య ప్రజలపై దాదాపు రూ.20వేల కోట్ల బాదుడుకు కాంగ్రెస్ కుట్రపన్నిందని వారు మండిపడ్డారు. ఎన్నికల్లో గెలవడానికి అడ్డమైన హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను గందరగోళం చేసిందని దుయ్యబట్టారు. ఎల్ఆర్ఎస్‌పై మాట మార్చిన కాంగ్రెస్‌ను బొందపెట్టాలనీ ప్రజలు అనుకుంటున్నారని ఇక కాంగ్రెస్‌కు గోరికట్టే సమయం ఆసన్నమైందన్నారు. ఇంత జరుగుతున్నా గుంపు మేస్త్రీ ప్రభుత్వం ఏమి చేస్తుందని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేసేంత వరకు మా పోరాటం ఆగదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెడ్పిటిసిలు, చైర్మన్, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, కో-ఆప్షన్ సభ్యులు పార్టీ పట్టణ మండల కమిటి సభ్యులు పార్టీ పట్టణ వార్డు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరచెర్ల మునిస్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు





### కొండల మధ్య కొలువుదీరిన రమణీయ దృశ్యాలు
### నింగినుండి జాలువారే పరవళ్ల సోయగాలు
### దట్టమైన అడవి...అందులో పురాత శివాలయం
### శివలింగానికి సహజసిద్ధంగా జలాభిషేకం

**చందంపేట, 6మార్చి, ప్రభాతవార్త:** కాకతీయ కాలంనాటి పురాత శివాలయంలో మహాశివుడు కొలువదీరాడు. ఆలయం పక్కనే పారుతున్న జలపాతం. ఇలా ఎంతో ఆహ్లాదంగా ఉన్న ఆలయం దశాబ్దాలుగా మరుగున పడిపోయింది. ధూప, దీప నైవేద్యాలకు నోచుకోలేకపోయిందిచందంపేట మండలం మునిచెర్ల స్వామి ఆలయం. శివరాత్రి సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే ఏర్పాట్లు చేస్తున్నారు.

**450అడుగుల ఎత్తులో...**

మునిస్వామి గుట్ట 450 అడుగుల ఎత్తులో కొలువై ఉన్న శివాలయం చరిత్ర ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అభివృద్ధికి సహకరించాలని ఇక్కడి భక్తులు కోరుతున్నారు.



**ఎన్నెన్నో విశేషాలు:**

కొండపై కొలువై ఉన్న శివలింగంను ఎప్పుడూ గుట్టల నుండి జాలువారుతున్న నీటి పరవళ్లు అభిషేకిస్తూనే ఉంటాయి. ముని స్వామి ఆలయాన్ని గుట్టకింది భాగంలో నిర్మించారు. ముందు స్తంభాలను మాత్రమే నిలబెట్టి వెనుక భాగంలో గుట్టనే ఆలయంగా మలిచారు. ఓచోట చతురస్రాకారంలో ఉన్న ఇటుకలతో ఒక నిర్మాణం ఉన్నది. ఇటుకలు కేవలం 200నుంచి 300 గ్రాముల బరువు ఉన్నాయి. ఈ ఆలయానికి అపవిత్రంగా వెళితే అక్కడి కందిరీగలు ,గబ్బిలాలు హాని చేస్తాయని ఇక్కడి గిరిజనులు విశ్వసిస్తారు. గుడిలోనే కాకుండా శిథిలావస్థకు చేరిన మరొక్క ఆలయ ఆనవాళ్లు కూడా ఉన్నాయి. ఇక్కడ శివలింగం చుట్టూ చిన్నసైజులో మరో 20 చిన్న లింగాకారాలు ఉన్నాయి. ఆలయం పక్కనే చిన్న గుహలాంటి నిర్మాణం ఉంది. ఇక్కడి నుండి శ్రీశైలం వరకు రహస్య మార్గం ఉందని స్థానికులు చెబుతుంటారు. ప్రతి ఏటా ఇక్కడ బావోజీలు పూజలు నిర్వహిస్తారు.

**ఎలా వెళ్లాలి..**

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం యల్మలమంద గ్రామ పంచాయతీ పరిధిలోని దేవరచెర్ల చేరుకోవాలి అంటే 35 కిలోమీటర్లు ప్రయాణం ఉంటుంది, దేవరచర్ల తండానుండి శివాలయం చేరుకోవాలంటే మూడు కిలో మీటర్లు వెళ్లవలసి ఉంటుంది. గతంలో కాలినడకన వెళ్లే విదంగా ఉండేది. ఇప్పుడు స్థానికులు విరాళాల రూపంలో సేకరించిన నిధులతో దారి ఏర్పాటే చేశారు. రెండు కిలోమీటర్ల వరకు ఈ దారి ఉంటుంది. అక్కడి నుండి శివాలయం చేరుకోవాలంటే కొండలు, గుట్టలు, దట్టమైన చెట్ల పొదలు దాటి ఒక కిలోమీటరు నడవాల్సి ఉంటుంది. దేవరకొండను పాలించిన రేచర్ల పద్మనాయక్ వెలమ వంశస్తులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పురావస్తు శాఖ గుర్తించింది.

**శివరాత్రికి ఏర్పాట్లు:**




ఆలయానికి చేరుకోవడానికి గతంలో తీసిన రోడ్డు వర్షం కారణంగా రహదారి గుంతలుగా మారిపోయింది. దీంతో గ్రామస్తులే చొరవ చూపి రోడ్డును జెసిబితో మార్గాన్ని మరమ్మత్తులు చేయిస్తున్నారు. శివరానరతికి ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 8న మహాశివరాత్రి ఉత్సవాలకు తరలిరావాలని ఆలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు.

**గిరిజనులే పూజారులు:**

యల్మలమంద గ్రామ పంచాయతీ గ్రామానికి చెందిన గిరిజనులే 70ఏళ్ల క్రితం పశువులను మేపుతున్న క్రమంలో ఈ శివలింగాన్ని చూశారు. నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంత గిరిజనులు ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నారు. దేవరకొండ, నల్లగొండ, మహాబూబ్ నగర్, గుంటూరు, హైద్రాబాద్ తదితర ప్రాంతాలనుండి భక్తులు దేవరచర్ల శివుడిని దర్శించుకునేందకు శివరాత్రి పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. గుట్ట పైకి సిసి రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తే ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు చెబుతున్నారు.



**కేతావత్ హేమ్లా నాయక్: శ్రీముని దేవుని హేమ సాకర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్**

క్రీస్తు పూర్వం 13వ శతాబ్దంలో నిర్మితమైఎన్నో ఎన్నెన్నో వైభవాలు, జాతరలు, పుణ్య కార్యక్రమాలు జరిగినట్లు ఆధారాలు ఉన్నాయని పురావస్తు శాఖ నల్లగొండ జిల్లావారు తెలియజేశారు. అంతటి వైభవం కలిగిన ఈ పురాతనమైన శివాలయాన్ని అభివృద్ధి పరిస్తే ఇక్కడి ప్రాంతాలన్ని పర్యాటక కేంద్రాలుగా మారి ప్రజలకు జీవనోపాధి కలుగుతుందని ,ఆదిశగా ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాము. శ్రీ ముని శివాలయంను అన్ని సౌకర్యాలతో ,మౌలిక వసతులతో పాటు రోడ్డురవాణా సౌకర్యం కల్పించినట్లైతే రెండవ కాశిగా, రెండవ శ్రీశైలంగా అంతటి వైభవాన్ని చూడగలుగుతాము. గత ప్రభుత్వంలో ఎన్నో ఆర్జీలు పెట్టుకున్నా కనీసం విజిట్ చేయడానికి కూడా సహకరించలేదని , ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ ముని శివాలయం అభివృద్ధి సంతరించుకునేలా ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పరచాలని ప్రజల ఆకాంక్షను గుర్తించాలని కోరుతున్నాం. ఈ ఆలయానికి ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయాలని ట్రస్ట్ వైస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, ప్రతాప్‌సింగ్, భదర్ సింగ్‌లు కోరారు.

## మహాశివరాత్రి, రంజాన్ పండుగలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**గుండాల, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయ నిర్వాహకులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ .. వచ్చే మహాశివరాత్రికి అన్ని పూర్తి చేయవలసిందిగా కమిషనర్‌ను కోరారు. అదేవిధంగా రంజాన్‌కు ఈద్గాలలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## ఆధునిక సాంకేతిక విధానాలపై సీఎం అవగాహన

### వీక్షించిన మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు



**గుండాల ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రావణ ప్రారంభోత్సవ కార్యక్రమంను హైదరాబాదు నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి దామోదర రాజ నర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో కూడా రైతులకు ఉచిత పంటల బీమా పథకాన్ని వానాకాలంలో అమలు చేస్తామన్నారు. దృశ్య శ్రవణం ద్వారా శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో వారి వ్యవసాయ క్షేత్రాలలో లేదా రైతు వేదికలోనైనా వివిధ పంటలలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను, నూతన వ్యవసాయ విధానాలను చర్చించటం జరుగుతుంది. దృశ్య శ్రవణంను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడిఏ వెంకటేశ్వర్‌రావు, గుండాల, మోత్కూర్, అడ్డగూడూరు ఎంఏఓలు లావణ్య, స్వప్న, అరుణ, ఆలేరు డివిజన్ పరిధిలోని ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న సమస్యలు రెండు రోజుల్లో పరిష్కరించాలి : కలెక్టర్



**పెన్‌పహాడ్, 6మార్చి, ప్రభాతవార్త:** ధరణి ధరఖాస్తుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ ధరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన రైతు అనిత భూసమస్యపై కలెక్టర్‌కు విన్నవించగా, స్పందించిన కలెక్టర్ వెంటనే అనిత ధరఖాస్తును పరిశీలించారు. ఈ విషయంపై ఆయన తహసీల్దార్‌కు పలు సూచనలు చేశారు. అక్కడే ఉన్న గ్రామ రైతులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి మాడ్యూల్స్‌తో మాలాంటి రైతుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అని, తన సమస్యను వెంటనే పరిష్కరించిన కలెక్టర్‌కు రైతు అనిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ లాలు, ఆర్ఐ మట్టయ్య, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ బండి చెన్న కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




# ఎండిన పొలాలకు పరిహారం చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

<u>మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త</u>

ప్రభుత్వం ఎండిన పంట పొలాలను గుర్తించి రైతులను నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం, అన్నారం గ్రామాల్లో ఎండిన పొలాలు పరిశీలించి మాట్లాడుతూ పంట చేతికందే సమయంలో నీరందక వేలాది ఎకరాలు ఎండిపోయాయని, ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. నియోజకవర్గంలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రెండు మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వ్యవసాయ, రెవిన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక



పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీను, నాగయ్య, నాగరాజు, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలపై పాలకులను నిలదీస్తాం

### -నాడు అసెంబ్లీలో ఎల్అర్ఎస్‌కు అడ్డుతగిలి..నేడు అమలు చేయడం సిగ్గు చేటు..
### -514 అడుగులున్నా సాగుకు నీరిచ్చిన గొప్ప వ్యక్తి కెసిఅర్: మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

<u>మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త</u>



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై పాలకులను అడుగడుగునా నిలదీస్తామని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఎల్అర్ఎస్ రద్దు సాగు ఎడమకాల్వకి నీటిడుదల చేయాలంటూ బిఅర్ఎస్ పిలుపు మేరకు బుధవారం మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం భాస్కర్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎల్అర్ఎస్ అమల్లోకి తెస్తే అప్పుడు ప్రతిపక్షలో ఉన్న ప్రస్తుత మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలు తీవ్రంగా అడ్డుకున్నారని..ఇప్పుడు మంత్రిస్థాయిలో ఉన్న నాయకులు 25వేల కోట్ల ప్రజాధనం లూటి చేసేందుకు యత్నిస్తున్నారని అరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌కి పగుళ్ళు ఏర్పడితే నిర్మాణ సంస్థని బాధ్యుల్ని చేయాల్సిన పాలకులు ప్రతి పక్షంని బద్నామ్ చేయడం సరైంది కాదన్నారు. సాగర్ ప్రాజెక్ట్‌లో 510 అడుగుల నీరున్నప్పుడు కూడా సిఎం కెసిఅర్ రైతు ప్రయోజనాల కోసం ఎడమకాల్వకు నీరు విడుదల చేశారని..ప్రస్తుతం 516 అడుగులు నీరున్నా నీటి విడుదల చేయకపోవడం రైతుల పట్ల కాంగ్రెస్ కక్షపూరిత వైఖరికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పెద్ది శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మట్టపల్లి సైదులుయాదవ్, చిర్ర మల్లేష్, కంచుగంట్ల లింగయ్యయాదవ్,సాధినేని శ్రీనివాస్‌రావు, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండి షోయబ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన

<u>హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 6 ప్రభాతవార్త</u>

ఎల్ఆర్ఎస్‌పై (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) తెలంగాణ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ శాసనసభ్యులు సైదిరెడ్డి పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు హుజూర్‌నగర్ పట్టణంలో బుధవారం ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు, ప్రస్తుత మంత్రులు నో ఎల్ఆర్ఎస్, నో టిఆర్ఎస్ అని చెప్పి ఇపుడు ఎల్ఆర్ఎస్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 2020నుంచి పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి మార్చి 31 లోగా క్రమబద్దీకరణ ప్రక్రియను ముగించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై ఆర్థికభారం మోపడానికి ఎల్ఆర్ఎస్‌ను ఆదాయ వనరుగా వాడుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్ పథకాలకు ఆనాడు అడ్డు చెప్పి ఇపుడు అవే పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు చెప్పిన మాటలు గాలికి వొదిలి నాలుక మడతేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని ప్రస్తుత డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క నాడు హామీ ఇచ్చారని ఇపుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉచితంగా భూములు




క్రమబద్దీకరిస్తానని చెప్పిన విషయం మర్చిపోయారా అని గుర్తు చేశారు. ఈ ధర్నాలో జడ్‌పిటిసిలుకొప్పుల సైదిరెడ్డి, జగన్‌నాయక్, చింతారెడ్డి చంద్రకళ, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు జక్కుల వీరయ్య, దొంగరి మంగమ్మ, మాజీ జడ్‌పిటిసి చెన్నబోయిన సైదులు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, నాగండ్ల శ్రీధర్, విజయ్‌బాబు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్,మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య, అరిబండి సురేష్, కిష్టపాటి అంజిరెడ్డి, అబ్దుల్‌నబీ, చెవుల కవిత, డాక్టర్ లక్ష్మినరసింహారెడ్డి, రాంబాబు, సోమగాని ప్రదీప్, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరు సహరించాలి

### -ఒన్‌టౌన్ సిఐ సుధాకర్

<u>మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త</u>

శాంతిభద్రతల పరిరక్షణకు ప్ర జలందరూ సహకరించాలని ఒకటవ పట్టణ ఇన్స్‌పెక్టర్ జి.సుధాకర్ అన్నారు. ఇక్కడ సిఐగా పనిచేసిన పిడిఎన్ ప్రసాద్ బదిలీపై హైద్రాబాద్‌కు వెళ్లడంతో అయన స్థానంలో హైద్రాబాద్‌లోని పనిచేస్తున్న సిఐ సుధాకర్ బదిలీపై ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. బుధవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ అక్రమ దందా, నేరాలను అరికట్టేందుకు ప్రజాప్రతినిధులందరూ సహరించాలన్నారు.



# డిఎస్‌పి రవికుమార్‌కు ఘన సన్మానం

<u>మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త</u>



విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో బుధవారం సూర్యాపేట డిఎస్‌పి రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రజలకు 24గంటల పాటు విద్యుత్ అందించడంలో విద్యుత్ ఉద్యోగ సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రావు,డివిజన్ అధ్యక్షులు వంగర కృష్ణారావు, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, భరత్‌కుమార్, శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్టీసి మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

<u>మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త</u>



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ అర్టీసి డిపోలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులు మహిళా కండక్టర్లను ఘనంగా సన్మానించారు. డిపోమేనేజర్ పాల్ మాట్లాడుతూ భార్యగా తల్లిగా ఉద్యోగిగా మహిళలు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మహిళల పాత్ర ఎనలేనిదని, వారిని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఎం సంధ్యారాణి, రమణ, సైదమ్మ, పుష్ప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దిలావర్‌పూర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

<u>మిర్యాలగూడ,మార్చి 6 ప్రభాతవార్త</u>



మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం దిలావర్‌పూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రదానకార్యదర్శి బెజ్జం సాయి అద్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామంలో వైరల్ ఫీవర్ విజృంభిస్తుండగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం పిహెచ్‌సి డాక్టర్ నాగేశ్వర్‌రావు అధ్వర్యంలో గ్రామస్తులకు అరోగ్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, అంజమ్మ, సరిత, శారదా, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం,6మార్చి,ప్రభాతవార్త:

వ్యవసాయం,వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతనంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అందు బాటులో ఉన్న ఆధునిక సాంకేతి కతను విని యోగి ంచుకొని వ్యవసాయ అది కారులు శాస్త్ర వేత్తల సలహాలు అందించే రైతు నేస్తం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ మంకెన చిన కోటిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 110 రైతు వేదికలను దృశ్య, శ్రవణ విధానంతో ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు నేస్తం కేంద్రాలను బుధవారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, డిడిఏ హుస్సేన్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం చేసి ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు నూతన వంగడాల ఎంపిక,నూతన సాగు పద్ధతులతోపాటు చీడపీడల నివారణ,తెగుళ్ల నిరోధం, పంటల దిగుబడి,మార్కెటింగ్ తదితర అంశాలను అనుభవం ఉన్న ఆదర్శ రైతుల అభిప్రాయాలతో సహా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి అనుముల పాండ మ్మ, జెడ్పీటిసి ధనావత్ భారతి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, హాలియా డివిజన్ వ్యవ సాయ సహాయ సంచాలకులు వెంకటం వీందర్, మండల వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్, మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.శశికళ, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఏఈవోలు నాగరాజు, ఎల్.స్వాతి, క్రాంతి,స్వాతి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి

మోతె,6మార్చి,ప్రభాతవార్త:

వేసవిలో గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని ఇన్చార్జ్ ఎంపిడివో హరిసింగ్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రానున్న మూడు నెలల్లో గ్రామాలలో నీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. బోరు మోటార్లు కాలిన వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు నీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని సూచించారు. ఉపాధిహామి సిబ్బంది గ్రామాలలో ఉపాధి హామీలో కూలీలకు పని కల్పించి ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సంఘమిత్ర డిటి సూరయ్య, ఏఈ మణికంఠ, ఏపివో నగేష్, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# మోడీ నారీశక్తి వందన్ ప్రపంచ దేశాలకే ఆదర్శం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 6 ప్రభాతవార్త

కేంద్రంలోని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నారీ శక్తి వందన్ కార్యక్రమం ప్రపంచ దేశాలకే ఆదర్శమని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో నరేంద్ర మోడీ నారీ శక్తి వందన్ లైవ్ టెలికాస్ట్ కార్య క్రమం మహిళలకు ప్రదర్శన చేసి చూపించి మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సగభాగమైన మహిళలు ఎన్నో రంగాలలో ముందుకు నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు చైతన్యం కావలసిన అవసరం ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మోడీ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అందిస్తున్న విషయం ప్రజలు గమనించాలన్నారు. ప్రతి మహిళ విజయానికి చిరునామాగా మారాలన్నారు. భారతీయ సంస్కృతి అయిన చీరకట్టు, బొట్టు, నడక విదానాలతో కార క్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన వీరబాబు, కుక్కడపు వెంకటేశ్వర్లు, బిజెపి పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, మండల అధ్యక్షులు కుందూరు కోటిరెడ్డి, కీతా శ్రీనివాస్, పార్ధనబోయిన విజయ్, విజయభాస్కర్‌రెడ్డి, దుండిగల ఎల్లయ్య, నర్సింగ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామివారికి సహస్రనామ పుష్పార్చన



హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 6 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహలక్ష్మి వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో బుధవారం స్వామివారికి ఘనంగాసహస్రనామ పుష్పార్చన నిర్వహించారు. బూరుగడ్డ గ్రామస్థులైన పార్తనబోయిన నాగరాజు శైలజ దంపతులు ఈ కార్యక్రమం చేయించారు. అనంతరం భక్తులకు అన్నదానం వితరణ చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ సైదులు, అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, వెంకటేశ్వర్లు, కనకయ్య, వెంకటేశ్వర్లు, గురవయ్య, గురయ్య, విజ యశ్రీ, మేడలమ్మ, .గోవిందరెడ్డి, .కిరణ్‌గౌడ్, ఉపేందర్, భక్తులు, భక్తురాళ్లు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలింపు

పాలకవీడు మార్చి 6 ప్రభాతవార్త

యల్లాపురం గ్రామానికి చెందిన కొప్పు దుర్గయ్య ఎలాంటి అనుమతులు లేకుండా మూసీ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదుచేసితదుపరి చర్య నిమిత్తం మైనింగ్‌కు వ్రాయడం అయింది.




## సూర్యాపేట వార్త



## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ వివరాల ప్రకారం..పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన చిలుముల భానుప్రసాద్23) అనే యువకుడు చింతపల్లి క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భానుప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అవివాహితుడైన భానుప్రసాద్ మున్సిపాలిటీలో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపారు.

## 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత: ఎస్ఐ రవికుమార్

మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త



అక్రమంగా అంధ్రాకు తరలిస్తున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, బొలెరో వాహనాన్ని, ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా , ఐదుగురు వ్యక్తులు మహేంద్ర బొలెరో వాహనంలో 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తెలంగాణ నుండి దాచేపల్లి వైపు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. బియ్యాన్ని, వాహనాన్ని, నిందితులను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.

## బిఆర్ఎస్ నేతలు ప్రజలని మోసం చేయడం మానుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 6 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ నేతలు అధికారం కోల్పోయినా ఇంకా ప్రజలను మోసం చేయడం మాత్రం మానకోలేదని హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అ న్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ స్కీంమీద బిఆర్ఎస్ నేతలు చెపుతున్న మాటలు అవాస్తవాలని అన్నారు. ఎల్ఆర్ఎస్‌ను ప్రారంభించింది బిఆర్ఎస్ నేతలే అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ స్కీం పేరుతో 25లక్షల 44వేల దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టి వేధించిన గతబిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ స్కీం లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా క్లియర్ చేస్తుంటే ఓర్వలేక విమర్శలు, ధర్నాలకు దిగటం బిఆర్ఎస్ నేతలకే చెల్లిందన్నారు. ఎల్ఆర్ఎస్ సరళీకరణ వల్ల రిజిస్ట్రేషన్లు పెరగడమే కాకుండా భవన నిర్మాణాలు పెరిగి కార్మికులకు ఉపాధికూడా లభిస్తుందని అన్నారు. చౌకబారు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని బిఆర్ఎస్ నేతలకు హితవు పలికారు.

# మహిళ సాధికారిత కేవలం బీజేపీతోనే సాధ్యం

ఆలేరు ప్రభాతవార్త:

మహిళ సాధికారిత కేవలం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మహిళా మోర్చా, బీజేపీ జిల్లా మహిళా అధ్యక్షులు మాధురి చంద్ర, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి వందనం అభినయ్ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని అన్నారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్, జనధన అకౌంట్, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు, ముద్ర లోన్స్, సుకన్య సమృద్ధి యోజన, పోషణ్ మహాన్, ఇలా అనేక సంక్షేమ పథకాలు మహిళల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కొనియాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గుర్తు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, లక్ష్మి, అనిత రెడ్డి, మౌనిక, అర్చన, చిత్రలేఖ, శైలజ, కనకమ్మ, ప్రేమలత, బుడిగె లతా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

ఆలేరు ప్రభాతవార్త:




ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయం మందు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం 25 లోల కుటుంబాలకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ అమలుకు ప్రజల నుంచి రూ.20వేలు కోట్లు వసూలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని గులాబీ నేతలు ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఉచితంగా అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు పల్లా వెంకట్ రెడ్డి, తోట కురి అనురాధ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది రవీందర్ గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మాజీ డైరెక్టర్‌లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, కుత్తటి అంజన్‌కుమార్, బైరి మహేందర్, యూత్ అధ్యక్షులు ఐలి కృష్ణ, ఆత్మ చైర్మన్ జెల్లీ నర్సింహులు, చింతకింది మురళి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో పి.ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. బుధవారం స్వర భారతి, పిలుపు సంస్థ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల అరుణ్ తేజ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాఆన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, రాజకీయ పదవులలో మహిళలు పొందిన పదవులను వారే స్వీకరించి అన్ని విషయాలలో వారే మాట్లాడాలని, వారి స్థానాన్ని వారి కుటుంబ సభ్యులు(మగ) స్వీకరించకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదేనని చెప్పారు. అదేవిదంగా మహిళలు తమ కాళ్ళ మీద తామే నిలబడే విధంగా అన్ని రంగాల్లో ముందుండాలని, ఇలాంటి సమావేశాలు అందరూ మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో పిలుపు సమస్త వ్యవస్థాపకులు జనార్ధన్ మాట్లాడుతూ.. గత 33 సంవత్సరాలుగా మహిళలతో పని చేస్తూ వారి యొక్క అభివృద్ధిలో పాలు పంచుకోవడం జరిగిందని, ఒకప్పటి మహిళల యొక్క పరిస్థితులకి ఇప్పటి మహిళల యొక్క పరిస్థితికి చాలా తేడా అయితే వచ్చింది. ఆర్థిక




పరిపక్వత మెరుగైందని చెప్పవచ్చు కానీ ఇంకా చాలా విషయాలలో వెనుకబడి ఉండడం చూస్తున్నామని, కాబట్టి అందరూ మహిళలు సంఘటితమై వారి యొక్క హక్కులు నేర్చుకోవాలని కోరారు. అందుకోసం మా సంస్థ తరపున మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. తదుపరి చాలామంది మహిళలు వారి యొక్క విషయాలు పంచుకోవడం జరిగిందన్నారు. తుర్కపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 80 మంది మహిళలు, సంస్థ ఈడీ అమరేందర్ రెడ్డి, మ్యాక్స్ మేనేజర్ లక్ష్మి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట, రఘునాధపురం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో నగర సంకీర్తన

### -ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

### -మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు, నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రఘునాధపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామివారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందు నుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బిర్రు శ్రీనివాసులు, కూనూరు బిక్షపతి, ఎక్కల దేవి రాజు, నాళ్ళ శేఖర్, పెద్ది సంతోష్ కుమార్, వేముల



శ్రీమాన్, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. ఆలయంలో కుటుంబ సభ్యుల పేరున దాత కుటుంబం సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, గోత్రనామాలతో అష్టోత్తర పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు.




## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చెయ్యాలి

## -మద్దెపురం రాజు సీపీఎం గుండాల మండల కార్యదర్శి

గుండాల ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల 14 నెలల వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలని సిపిఎం ఉగండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం జీవో నెంబర్ 51 ద్వారా తీసుకొచ్చిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ కాలంలో 34 రోజులు సమ్మె చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ అమరవాది వెంకటేశ్వర్లు, పంప్ ఆపరేటర్ గూడయాకయ్య, పారిశుద్ధ్య కార్మికులు గూడ రాజు, అన్నెపర్తి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజ నరేష్‌ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో ఇటీవల రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇంజన్ నరేష్‌పై జరిగిన గాడి వల్ల చేయి విరగగా బుధవారం రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. రాజాపేటలో రైతు వేదిక భవనంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని తిరిగి వెళుతున్న సమయంలో కాల్వపల్లి వద్ద ఇంజ నరేష్ ఇంటి ముందు వాహనాల్ని ఆపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు పరామర్శించి జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. గొడవ వివరాలను ఇంజ నరేషన మంత్రికి తెలియజేశారు.




# అన్న ప్రసాదానికి రూ.25 లక్షలు నిధులు

## - కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి

మేళ్లచెరువు మార్చి 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవముల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ దేవాలయం ముందు భాగంలో గల తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో 5రోజులుఅన్నప్రసాద కార్యక్రమాన్ని వితరణ చేసేందుకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశామని, రూ.25 లక్షలు నిధులు కేటాయించామని దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సుమారు 3లక్షల మందికి అన్నప్రసాదం వితరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఐదు రోజుల జాతర నిర్వహణ, శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సుమారు 1000 మంది పోలీస్‌లతో భారీ పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆరుచోట్ల వాహనాల పార్కింగ్ ఏర్పాటుచేశామని, వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, మండల ప్రజాపరిషత్ ద్వారా వివిధ గ్రామపంచాయితీల నుంచి భారీస్థాయిలో ఆలయ పరిశుభ్రతకు పెద్ద



సంఖ్యలో పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటుచేశామని, ఆర్టీసివారు పెద్ద సంఖ్యలో బస్సులను సిద్ధం చేశారని, తొమ్మి ది లైటింగ్ ప్రభల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలకు ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఎద్దుల పందేలకు, రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు, భజన కోలాటముల పోటీలకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఆర్‌డబ్ల్యుఎస్, ఎన్‌ఎస్పీ శాఖ ద్వారా పుష్కలంగా నీటి సరఫరా జరిగే ఏర్పాట్లు చేస్తున్నామని, విద్యుత్‌శాఖ ఆధ్వర యంలో నిరంతరం విద్యుత్ సరపరా జరిగేందుకు, అన్ని దుకాణములకు సక్రమంగా విద్యుత్ సరఫరా అందించేందుకు విస్తృతస్థాయి ఏర్పాట్లు చేశామని, లక్షలాది మంది భక్తులు స్వయంభు శివలింగమును దర్శించుకునే విదంగా క్యూలైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఐదురోజుల తిరునాళ్ల జాతర కార్యక్రమాలు శాంతియుతంగా, విజయ వంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సుమారు 50 వేల మంది క్రీడాకారులు పాల్గొనే విధంగా ఆటల పోటీలు కోర్టులు సిద్ధమయ్యాయి. ఆలయ ప్రాంగణంలో 4వైపులా బొమ్మల దుకాణములు, మిఠాయిదుకాణాలు పెటే ్టందుకు దుకాణదారులంతా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భారీ ఏర్పాట్లతో తిరునాళ్ల జాతరకు సిద్ధం చేశారు. దేవాలయా

# ప్రజాపాలన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలి

## - మాజీ డిసిసి ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 6 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ అధికారులు రసీదులు ఇవ్వాలని మాజీ డిసిసి ఉపాధ్యక్షులు ఎస్‌కె.మనూ ్వర్ అలీ అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత ్వం ఇప్పటికే ప్రకటించిన గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలలో వివిధ కారణాల వలన దరఖాస్తు చేసుకోలేని పేదలకు న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత ్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కో సం ఆరు ప్రభుత్వ పథకాలను ప్రకటన చేసిందని, వాటిని దశలవారీగా ప్రజలకు అందించేందుకు ప్రణాళికబద్దంగా పని చేస్తుందన్నారు. ఈ పథకాలు పేదలకు క్షేత్ర స్థాయిలో అందేలా చూడాల్సి న బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. చాలా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజా పాలన దరఖాస్తులు చేసుకున్న చాలామం ది లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారిని అధికారులు గుర్తించి నా ్యయం చేయాలని కోరారు. నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన ఆర్డీవో శ్రీని వాసులుకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు.



లు, గర్భాలయాలు, సుగంధ ద్రవ్యాలతో శుద్ధి చేసి మహా శివరాత్రి నిరంతరం అ భిషేకాలతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శం భిరెడ్డి, ధర్మకర్తలు ఓరుగంటి నర్సి ంహా రావు, కమతం శ్రీని వాసరావు, గుగులోతు పద్మ, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, మా మిడి గణేష్, చాగంరెడ్డి గోవిం దరెడ్డి, కర్నాటి సత్య నారా యణరెడ్డి, పందిరి నాగి భావన వెంకటేశ్వ రరావు, పసుపులేటి శంభయ్య, మున్నూరు వెంకటేశ్వర్లు, చినపంగు చినబాబు, సుంకరబోయిన చందర్‌రావు, ఉప్పతల్ల శంకర్, కొంకపాక శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహాంరెడ్డితోపాటు జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం స్త్రీ, స్త్రీ లేకుంటే సమాజమే లేదు..

## - భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యలక సోమయ్యగౌడ్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 6 ప్రభాతవార్త

ప్రపంచంలో సృష్టికి మూలం స్త్రీ, స్త్రీ లేకుంటే సమాజం లేదని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యలక సోమయ్యగౌడ్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కాం ్యాలయంలో జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు శీలం వేణు ఆధ్వర్యంలో సీనియర్ శ్రామిక మహిళలు ఉప్పతల వీరమ్మ, నకిరెకంటి సుగుణ, వేముల మల్లీశ్వరి, కొరివి సుజాత, ఎన్.వెంకటనారాయణమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యలక సోమయ్యగౌడ్ మాట్లాడుతూ ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా




సమాజంలో స్త్రీ ఎందరికోమార్గదర్శకం అన్నారు. నేడు ఆడపిల్ల అని తెలియగానే ఆ పసికందును గర్భంలోనే తుంచేసే సంస్కృతి మారాలన్నారు. సమాజం, కుటుంబ ం అభివృద్ధి పరచడం లో స్త్రీ పాత్ర ఎనలేనిదన్నారు. నేడు దేశంలో మహిళలు వివిద రంగాల్లో రాణిస్తున్నారని ప్రశంసించారు. సమాజంలో స్త్రీ_లకు దేశ, రాష్ట్ర ప్రభుత్వాల రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను వివిధ రం గాల లో అభివృద్ధిలో భాగ ్స్వాములను చే యడంలో ప్రతి ఒక ్కరు భాగస్వాములు కా వాలన్నారు. ఈ కాం ్యక్రమంలో భవన నిం ్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి పిల్ల లమర్రి వెంకన్న, ఉపా ధ్యక్షులు పల్లపు ం ామకృష్ణ, స్లాబ్ మిల్లర్స్ వర్కర్స్ కన్వీనర్ ఉ ప్పతల రామక ృష్ణ, అ యి తగాని నాగేశ్వరరావు, సురేష్, ఆం జనేయులు, రేణుక, సైదమ్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సోమప్ప ఆలయ కమిటి చైర్మన్‌గా చిత్తనూరి సత్యనారాయణ

## - సోమప్ప ఆలయ నూతన కమిటి నియామకం

నేరేడుచర్లటౌన్ మార్చి 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని సోమవరం గ్రామపంచాయితీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయం నూతన కమిటిని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నల మాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదే శానుసారం దేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటి కమీ ్షనర్ రామకృష్ణారావు నియ ్మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆల యకమిటి చైర్మన్‌గా నేరే డుచర్లకు చెందిన చిత్తనూరి సత్య నారా యణ, వైస్ చైర్మన్‌గా లొడంగి లక్ష్మయ్య, కమిటి సభ్యులుగా మాలోతు బాలమణి, పగిడిమర్రి సోములు



,పెండం సైదులు, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలను నియమించారు. ఈ సందర్భంగా చిత్తనూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ కమిటి చైర్మన్‌గా సోమప్ప ఆలయం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భక్తులకు కావలసిన మెరుగైన సౌకర్యాల కల్పనకు పాటుపడతానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి, నేరేడుచర్ల మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డిలతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్ పరీక్షకేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఈవో

నేరేడుచర్లటౌన్ మార్చి 6 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా డిఐఈవో బుధవారం తనిఖీ చేశారు. డిఐఈవో హాజరై విద్యార్థులను స్వయంగా దగ్గ ర ఉండి తనికీ చేయించారు. జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డిఐఈవో సభ్యుడు లక్ష్మయ్య,ఛీఫ్ సూపరిండెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు

# కాశీలో ఏకాదశి నగర సంకీర్తన

రాజాపేట ప్రభాతవార్త:

మాఘ బహుళ ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం కాశి క్షేత్రంలో విశ్వేశ్వర సన్నిధిలో గుండు మధుసూదన శర్మ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండు మధుసూదన శర్మ, పార్నంది ఆంజనేయ శర్మ, ఫణి శర్మ, దిగుళ్ల గోపినాధ్ శర్మ, నాగరాజు శర్మ, వేణునాద శర్మ, చలివేదుల రాజేశ్వర శర్మ, క్రాంతి కుమార్ శర్మ, కాశీ విశ్వనాధ సేవా పరిషత్తు రాజమౌళీశ్వర సేవా పరిషత్తు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాశి విశ్వనాధ భగవాన్‌కి జై అంటూ కాశి నగరంలో మార్మోగించారు..



# శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథేశ్వర్ స్వామి పునః ప్రతిష్ట

### -ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

*శాలిగౌరారం,మార్చి06, ప్రభాతవార్త :*

శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో దాదాపు కోటి రూపాయల వ్యయంతో పునః ప్రతిష్టించిన శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథేశ్వర స్వామి మహోత్సవాలు ఈనెల నుంచి 25 నుంచి 27 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా పునః ప్రతిష్ట మహోత్సవ పోస్టర్‌ను బుధవారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుండా శ్రీనివాస్, మారం వేణుగోపాల్ రెడ్డి, ననుబోతు అంజయ్య, ఎంపిటిసి నక్క శంకరమ్మ మల్లేష్, మాజీ ఎంపీటీసీ కోక యాదయ్య, గ్రామ పురోహితులు కొడవటికంటి సుబ్రమణ్య



శర్మ, కమిటీ సభ్యులు పొన్నబోయిన వెంకన్న, యల్మకంటి యాదయ్య, పనికర కమలాకర్, మిట్టపెల్లి నర్సయ్య, అలకుంట్ల కృష్ణ, నిమ్మనగోటి అంతయ్య, యల్మకంటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బేడబుడగ జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిడుగొండ రామచంద్రు



*వేములపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 6 లోల ఓట్లు కలిగిన బేడబుడగ జంగాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడబుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిడుగొండ రామచంద్రు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా, వెనుకబడిన బేడ బుడగ జంగాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పక్కా ఇళ్లను కట్టించాలని, పేద కుటుంబాలకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌లను ఏబీసీడిలుగా వర్గీకరించి ఉపకులాలన్నింటికీ సామాజిక న్యాయం కల్పించాలన్నారు. బేడ బుడగ జంగాలు విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాలకు రాజకీయాల్లో సైతం రాణించేందుకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికి తమ బ్రతుకు మాత్రం మారడం లేదని బేడ బుడిగ జంగాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

## అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం వర్తింప చెయ్యాలి

### -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

*మోత్కూర్,మార్చి06, ప్రభాతవార్త :*

గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, అర్హులైన ప్రజలందరికీ వర్తింప చెయ్యాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిందని, గ్రామాలలో ప్రజాపాలనలో, దరకాస్తుల స్వీకరించి 200 యూనిట్లలోపు వాడేవరికి, ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిందని, దరఖాస్తు నింపడంలో లోపాలు ఉంటే లబ్ధిదారులకు, ఫోన్ చేసి సరిచేయ్యాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. అర్హులైన ప్రజలందరికీ, వర్తింప చేసేలా చూడాలని కోరారు.



## డా.గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డికు ఘనసన్మానం

*మోత్కూర్,మార్చి06, ప్రభాతవార్త :*



బుధవారం మోత్కూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డిని దత్తప్పగూడెం గ్రామ శాఖ నుండి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, మాజీ ఐడీసీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ డాక్టర్ ఆకవరం లక్ష్మణాచారి, అధ్యక్షులు తెప్పాల రాయల్, మోత్కూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు కారు పోతుల శ్రీనివాస్ శీరిష, నాయకులు నారమల్ల రవి, గుండు యాదగిరి, శీలం రాజు, ఎలుగులింగమల్లు, ఎండి.జహంగీర్, భోనగిరి సంతోష్, బందెల వెంకన్న పాల్గొని శాలువాతో సత్కరించారు.

## క్యాంపు రహదారిపై వీధి లైట్లు ఏర్పాటు చేయాలి

*వేములపల్లి,మార్చి06, ప్రభాతవార్త :*

వేములపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపు ప్రధాన రహదారిపై వీధిలైట్లను బుగ్గబావిగూడెంలో రహదారి వెంటనే మురుగు నీటి మళ్లింపు కాల్వను ఏర్పాటు చేయాలని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ చలబట్ల చైతన్య ప్రణీత్ రెడ్డిలు బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేములపల్లి నుంచి క్యాంపుకు వెళ్లే వాహనదారులు, ప్రజలు రాత్రి సమయంలో దారి కనిపించక ప్రమాదలకు గురవుతూ ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. బుగ్గబావి గూడెంలో డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు రహదారిపై ప్రవహించి వాహనదారులు ప్రమాదలకు గురవుతున్నారన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ చెక్కు అందజేత

*వలిగొండ ప్రభాతవార్త:*

మామిల్లగూడెం గ్రామానికి చెందిన పలసమోని లావణ్యకు శస్త్రచికిత్స గాను రూ.1,50,000 ఎల్‌ఓసీ చెక్కుని బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలి కుటుంబానికి ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మోటే బాలు, నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







## భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ కో కన్వీనర్‌గా మహేందర్

*గుండాల,మార్చి06, ప్రభాతవార్త :*



భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ కో కన్వీనర్‌గా మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన చేదే మహేందర్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్చార్జి సురభి ద్వివేది, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని, నియామకానికి సహకరించిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల వలెప పనిచేయాలని కోరారు.

## కాళేశ్వరం ద్వారా రైతాంగానికి సాగు జలాలు అందించాలి

### -యాదాద్రి భువనగిరి కలెక్టర్‌కు రైతుల వినతి

*గుండాల,మార్చి06, ప్రభాతవార్త :*

రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు జలాలు అందించాలని అడ్డగూడూరు మండలానికి చెందిన రైతులు బుధవారం యాదాద్రి భువనగిరి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాజెక్టులలో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, తక్షణమే కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేపట్టి సాగు నీరు అందించాలని, సాగు విడుదల చేస్తేనే బోర్లు, బావుల్లో నీరు పుష్కలంగా లభిస్తాయని అన్నారు. పంట పొలాలకు నీరందక నానా అవస్థలు పడుతున్నారని, రాజకీయాలు పక్కన పెట్టి రైతులకు సాగునీరు అందించాలని వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో స్వామి, కనకయ్య, అంజయ్య, సోమయ్య, సత్తయ్య, మల్లయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*గుండాల,మార్చి06, ప్రభాతవార్త :*



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిర్రగూడూరు గ్రామ శివారులో బిక్కేరు వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా చౌగోని సందీప్ తన యొక్క ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు వాగు వద్దకు ట్రాక్టర్‌ను సీజు చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

## నూతన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌లకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సన్మానం

*మోత్కూర్,మార్చి06, ప్రభాతవార్త :*

మోత్కూర్ మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డికి ఈనెల 7వ తారీకు మధ్యాహ్నం 12:30 గంటలకు స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూర్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఓ.సత్యనాథ్, మెట్టు మంగేష్ బుధవారం విలేకరులకు తెలిపారు. వీరితోపాటుగా కౌన్సిలర్లు కూడా ఆత్మీయ సన్మానం చేస్తామని వారు తెలిపారు. రెడ్‌క్రాస్ సభ్యులంతా విధిగా హాజరు కావాలని కోరారు. వారి వెంట ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్‌రెడ్డి, కోశాధికారి బుస్స రవి తదితరులు పాల్గొన్నారు.

## వీర బ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాని

–సహకార సంఘం చైర్మన్ సత్యనారాయణ

మునగాల ప్రభాతవార్త:



శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాని అని మునగాల సహకార సంఘం చైర్మన్ కందిబండ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న 46 వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన, హనుమాన్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. స్వామివారి దీవెనలు అందరికీ కలిగి ఉండాలని అన్నారు. 46 సంవత్సరాలుగా కమిటీ వారు వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవసాయ ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ.. 6 నుండి 10వ తేదీ వరకు కళ్యాణ మహోత్సవాలు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇనుగుర్తి వీరాచారి, ముత్యాల కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, దేవినేని శ్రీనివాసారావు, దేవాలయ ప్రధాన అర్చకులు లక్ష్మణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తాం



–ఆర్డీవో సూర్యనారాయణ

**మునగాల ప్రభాతవార్త:** మునగాల ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్డిఓ సూర్యనారాయణ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధరణి పెండింగ్ సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తామని, తహసిల్దార్ కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించారు. మండల కేంద్రం లో జరుగుతున్న ప్రజాపాలన ప్రత్యేక కౌంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు కృషి చేయాలి

మునగాల ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయం మునగాల యందు వేసవి కాలం నీటి యద్దడి సమస్యపై మండల పరిషత్ అధ్యక్షురాలు యలక బిందు నరేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నీటి సమస్య లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేవిధంగా కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.రమేష్ దీన్ దయాల్, మండల తహసిల్దార్ వి.ఆంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మిషన్ భగీరథ డీఈ, మిషన్ భగీరథ ఏఈ, మండల పంచాయతీ అధికారి ఎన్.భూపాల్ రెడ్డి, అందరూ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతు నేస్తంపేరిట వీడియో కాన్ఫరెన్స్

పాలకవీడు మార్చి 6 ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతు వేదికలలో దృశ్య శ్రవణ (వీడియో కాన్ఫరెన్స్) సేవలను రైతునేస్తం పేరిట సిఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సచివాలయం నుంచి ప్రారంభించారు. ఇందులో భాగంగా గుడుగుంట్లపాలెం రైతువేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ పూర్తి స్థాయిలో వినియోగానికి అందుబాటులోకి రావడం జరిగింది. దీంతో ప్రతి మంగళ, శుక్రవారాలలో ఆన్‌లైన్‌లో శిక్షణ ద్వారా శాస్త్రవేత్తలు, అధికారులు రైతుల మధ్య ప్రత్యక్ష, పరస్పరవిషయ మార్పిడికి సులభమార్గంగా రైతు వేదికలు నిలవనున్నాయని తెలిపారు. శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖి చర్చించడానికి



వీలు కలుగుతుంది. రైతు వేదికలలో ప్రతి మంగళ, శుక్రవారాలలో రైతులకు నేరుగా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తారు. వ్యవసాయంతోపాటు ఇతర శాఖల అధికారులుకూడా రైతులకు అవగాహన కల్పించేందుకు అనుకూలంగా వేదిక రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడుగుంట్లపాలెం రైతు వేదిక నుండి ప్రజా ప్రతిని ధులు ఎంపిపి గోపాల్‌నాయక్, ఎంపిటిసిలు మీసాల ఉపేందర్, దొంగల వెంకటయ్య, బండావత్ రామారావు, మార్కెట్ కమిటి మెంబర్లు వెంకటరెడ్డి, శేషిరెడ్డి, హుజూర్‌నగర్ ఏడిఏ సంధ్యారాణి, మండల వ్యవసాయాధికారులు బి.శ్రీనివాస్, ప్రియతమ్‌కుమార్, జావీద్, వ్యవ సాయ విస్తరణ అధికారులు హార్టికల్చర్ ఆఫీసర్ అనిత, పాలకీడు ఎంపి డీవో లక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ శంకర్, ఎంపివో దయాకర్, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, పంచాయితీ సెక్రటరీ నాగపద్మజ, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే మహిళలకు అభివృద్ధి

...సంకినేని

పెన్‌పహాడ్,6మార్చి,ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే మహిళలకు అభివృద్ధి జరిగిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో నరేంద్రమోడి ప్రవేశపెట్టిన శక్తివంతం కార్యక్రమాన్ని వీడియో ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో లక్షల కుటుంబాలకు మేలు చేకూరిందని అన్నారు. ఆయుష్మాన్ భారత్, ఆవాస్ యోజన, సుకన్య సమృద్ధి పథకం, స్వయం సహాయక రుణాలు తదితర పథకాల ద్వారా ఎంతోమందికి ప్రయోజనం జరిగిందని, మహిళలకు ఉద్యోగ అవకాశాలు, రుణాలు అందించి మహిళల సంక్షేమ కోసం బిజెపి కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేందర్, మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మధు, నాయకులు బొలిశెట్టి భిక్షమయ్య, చామకూరి వెంకటేష్, మామిడి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

– హుజూర్‌నగర్ సిఐ చరమ ందరాజు

**హుజూర్‌నగర్ క్రైం మార్చి 6 ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని ఉద్యోగాలపై దృష్టి సారించాలని హుజూర్‌నగర్ సిఐ చరమ ందరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నందు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువత ఉద్యోగాలపై దృష్టి సారించాలనియువత గంజాయి సేవించినా, అక్రమ రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, మత్తు పదార్థాల అలవాట్లను వదిలేసి తల్లిదం డ్రులకు, సమాజానికి మంచి గుర్తింపు తేవాలన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలన్నారు. మహిళల పట్ల సోదర భావంతో మెలగాలని అలాగే పిడిఎస్ బియ్యం రవాణచేసిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 7 మండలాల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:




ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల స్టేజీ వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. హాలియా ఎస్.ఐ. డి.సతీష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి (సాగర్) మండలంలోని శ్రీరాంపల్లి గ్రామానికి చెందిన సీతారాం(45) అనే వ్యక్తి బైక్‌పై పెద్దవూర నుంచి హాలియా వస్తుండగా అదే సమయంలో అనుముల వైపు వెళ్తున్న ట్రాక్టర్ బైక్‌పై వస్తున్న సీతారాంను ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్.ఐ. తెలిపారు.

## బెర్రీ ఐస్క్రీమ్ పార్లర్‌పై ఎస్ఓటి పోలీసుల దాడులు

చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని బె ర్రీ ఐస్క్రీం పార్లర్‌పై ఎస్ఓటి పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఉప్పల్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ కాల పరిమితి మించిన ఐస్క్రీంలను విక్రయిస్తున్నారన్న సమాచారంపై దాడులు చేసి కాలం దాటిపోయిన సుమారు రూ.లక్ష విలువచేసే ఐస్క్రీంలను స్వాదీనం చేసుకుని సీజ్ చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. ఐస్క్రీంలను విక్రయిస్తున్న యుపికి చెందిన చంద్రాస్, ఐరాలను అదుపులోకి తీసుకున్నారు.

## చెన్నయ్య సేవలు మరువలేనివి

చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త

తంగడపల్లి మాజీ నీటి సంఘం చైర్మన్‌గా ఊదరి చెన్నయ్య గ్రామాభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చెన్నయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, కొయ్యడ సైదులుగౌడ్, అంతటి బాలరాజు, కొండూరు వెంకన్న, బాలగోని వెంకటేశం, రావుల స్వామి, సామకూర యాదయ్య, ఇప్ప వెంకటేశం, బత్తుల లింగస్వామి, మిద్దెల వీరేశం తదితరులున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల రూరల్, మార్చి 06, ప్రభాతవార్త:



చిట్యాల మండలం నేరడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించు కున్నారు. విద్యార్థులే అధికారులుగా, నాయకులుగా వ్యవహరించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎంగా ప్రతీప్, కలెక్టర్‌గా శ్రీకాంత్, ఎమ్మెల్యేగా మణికంఠ, జిల్లా విద్యాధికారిగా జోత్స్న, మండల విద్యాధికారిగా మహతి తమ పాత్రలకు తగిన విధంగా చక్కగా పోషించారు. స్వపరిపాలనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ దుబ్బాక శోభవెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ, దుబ్బాక జితేందర్ రెడ్డిల సహకారంతో కొనుగోలు చేసిన బహుమతులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి సత్తయ్య అందజేసి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి భవిష్యత్తులో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవిలత, వనజ, రామలింగయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి ప్రాణ ప్రతిష్ఠలో చిన్న జీయర్, మంత్రి కోమటిరెడ్డి



**గుండాల,ప్రభాతవార్త:** భువనగిరి పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం త్రిదండి చిన్న జీయర్ స్వామి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 359 మంది విద్యార్థులు గైర్హాజరు

**గుండాల, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బుధవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలో మొత్తం 5619 విద్యార్ధులకు గాను 5260 మంది విద్యార్ధులు హాజరయ్యారని, 359 మంది విద్యార్ధు లు గైర్హాజరయ్యారని ఇంటర్మీడియట్ మోడల్‌అధికారి సి.రమణి తెలిపారు.

## వచ్చేసారి మంత్రి కానున్న బీర్ల ఐలయ్య

-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**రాజాపేట ప్రభాతవార్త:** వచ్చేసారి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి దక్కనుందని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మొదటిసారిగా రాజాపేటకు విచ్చేసి రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడిన అనంతరం పలువురు మంత్రికి శాలువా పూలమాలతో సత్కరించిన సమయంలో మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు సన్మానం వద్దని ప్రభుత్వ విఫ్‌గా కొనసాగుతున్న బీర్ల ఐలయ్య వచ్చేసారి మంత్రి కానున్నాడని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. దీంతో అక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు చప్పట్లు కొట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సిల్వర్ బాలరాజు గౌడ్, నమిల కేదారి, రాజాపేట అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, చంద్రారెడ్డి, గౌరభక్కులు, నాగిర్తి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు పూర్తి

-రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**గుండాల, ప్రభాతవార్త:** మూడు నెలల్లోనే రాష్ట్రంలో 30వేల ఉద్యోగులను పూర్తి చేయడం జరిగిందని రాష్ట్రరోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాకు సంబంధించిన అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, జిల్లాకు చెందిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డితో సాగునీరు, తాగునీరు ప్రాజెక్టులపై చర్చించడం జరిగిందని, జిల్లాలో అదనంగా మరో 200 కోట్లతో గంధమల్ల, బస్వాపూర్ పనులు పూర్తి చేసుకుని మల్లన్న సాగర్ నుండి తాగు నీరు అందించడం జరుగుతుందని, అలాగే కొన్ని రోడ్లను కూడా సాంక్షన్ చేసుకునే కార్యాచరణలో ఉన్నామని, జిల్లాలో రోడ్ల పను కూడా పూర్తి చేయడం జరుగుతుంది తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఒకటో తారీఖునే వేతనాలు అందించి మళ్లీ పాత రోజులు తీసుకురావడం జరిగిందని, గతంలో 15, 20 తారీకు మధ్యలో ఉద్యోగులకు వేతనాలు అంది అనేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారని, బ్యాంకులలో రుణాలకు సంబంధించి స్కోర్ కోల్పోతున్నారని అన్నారు. గత మూడు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, శాసనసభ్యులు మంత్రుల ఒక టీముగా ఏర్పడి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో ఐదు అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని, వారి కళ్ళల్లో ఆనందం కనబడుతున్నదని, అలాగే ఈనెల నుండి కరెంటు జీరో బిల్లు చూసి ప్రజలు సంతోషపడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక సిస్టం ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. మెగా డిఎస్సీ ప్రకటించామని వచ్చే నెలలో ఎగ్జామ్ ఉంటుందని, అలాగే 565 గ్రూప్ వన్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈనెల 11వ తేదీన భద్రాచలంలో ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తారు అన్నారు. అన్ని గ్రామాలను తిరుగుతున్నామని, సమస్యలను పరిష్కరిస్తున్నామని, బస్వాపూర్ ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 200 విద్యుత్ యూనిట్ల ఉచిత పథకం మొదలుపెట్టామని, భారతదేశంలో రూ.500లకే గ్యాస్ పథకం ఎక్కడ లేదని, మిగతా రూ.700 వారి అకౌంట్‌లో పడతాయని అన్నారు. ఈనెల 11వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రథమ దశలో అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రూ.5లక్షలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రిని కలిసి త్రిబుల్ ఆర్ పనులకు సంబంధించి నిధులు అడగడం జరిగిందని, త్రిబుల్ ఆర్ వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎవరికి నష్టం కలగకుండా మార్పులు చేర్పులు చేసుకుంటూ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా మారుతుందని అన్నారు. రాష్ట్రంలో రోడ్లకు సంబంధించి అసెంబ్లీ నియోజకవర్గానికి 30 కోట్ల చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో రోడ్ల పనులకు 1150 కోట్లతో టెండర్లను పిలవడం జరిగిందని, అలాగే రాయగిరి బ్రిడ్జి రోడ్డు పనులు కూడా వేగంగా నడుస్తున్నాయని తెలిపారు. అర్హులైన వాళ్ళందరికీ రేషన్ కార్డు త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేస్తూ ప్రజలకు అందించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**గుండాల ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండాగే అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు 2024 ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించబడే బ్రహ్మోత్సవాలల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామీణ నీటి పారుదల శాఖ మంచినీటి సరఫరా పెంచాలని, ప్రత్యేకంగా 17, 18, 19వ తేదీలలో ఎక్కువ సంఖ్యలో నీటి సరఫరా మరింత మెరుగుపరచాలని, భక్తులు తాగునీటికి ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పుణ్యక్షేత్రంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా నియమించుకొని పారిశుద్ధ్య చర్యలు నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల రోజులలో బస్సుల సంఖ్య పెంచాలని, అన్ని మండల కేంద్రాల నుండి బస్సులు నడపాలని, సమయపాలన పాటించాలని, ముఖ్యంగా స్వామివారి కళ్యాణం జరిగే 18వ తేదీ రాత్రి 8:45 గంటలకు కళ్యాణం పూర్తయిన తర్వాత తిరిగి వెళ్లేందుకు అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసుకోవాలని, ఉప్పలస్ చెంగిచ్లె డిపోల సహకారంతో అదనపు బస్సులను ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ డీపో మేనేజరును ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా యాదగిరిగుట్ట, పరిసర గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, అధికారులు, విఐపిలు భారీ ఎత్తున హాజరయ్యే అవకాశం ఉన్నందున భారీ భద్రత చర్యలు, పార్కింగ్ ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని డిప్యూటీ పోలీస్ కమీషనర్‌ను కోరారు. డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలలో బందోబస్తు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రముఖుల సెక్యూరిటీ తదితర ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్త చర్యలు పోలీసు శాఖ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరాఇ ఆర్డిఓ అమరేందర్, యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణారావు, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ రమేష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ అజయ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, వాటర్ గ్రిడ్ ఇంజనీర్ అరుణ రాథోడ్, విద్యుత్, రోడ్లు భవనాలు, రవాణా, ట్రాఫిక్, పోలీసు అధికారులు, సూపరింటెండెంట్ కే.పార్థసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గతంలో వడగండ్ల బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి

మొదటి పేజీ తరువాయి

. బుధవారం ఆయన రాజాపేట రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. గతంలో వడగండ్ల వల్ల పదివేల ఎకరాల పంట నష్టం జరిగిందని మంత్రి చెప్పారు. వారందరికీ పరిహారమందేలా చూడాలన్నారు. కేవలం ఆలేరు, భువనగిరి నియోజకవర్గ ప్రాంతంలో వడగండ్ల వానలు అధికంగా ఉంటాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు. రాజాపేట రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు. రైతులకు ఆధునిక సాంకేతిక విధానాల అవగాహనపై అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు రైతులకు సలహాలు, సూచనలు అందిస్తూ అవసరమైన



సహాయాన్ని అధికారులు చేపట్టాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా రైతు వేదికల లక్ష్యాలను నెరవేర్చే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతులు నాటు వేసి సమయం నుండి కోత కోసి పంటను విక్రయించే వరకు అధికారులు రైతు వేదికలలో అవసరమైన సమావేశాలు వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించాలని, సంబంధిత అనుబంధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అండగా ఉండాలన్నారు. వరి పంట కాకుండా ఇతర పంటలకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో సరైన వర్షాలు లేని కారణంగా వచ్చే వేసవికాలంలో తాగు, సాగునీటి ఎద్దడి రానుందని, అధికారులు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి కోసం బోర్లు వేయొద్దని ఉత్తర్వ విషయంలో తగు నిర్ణయాలు తీసుకొని అవసరమైతే కొత్త బోర్లను వేయాలన్నారు. జియాలజీ డిపార్మెంట్ అధికారుల సలహాలు సూచనలతో ప్రజలకు త్రాగునీటి వసతి కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదికలు రైతుల ప్రయోజనం కోసం కొనసాగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సెక్టర్ పరిధిలోని రాజాపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, మోటకొండర్ మండలాల వ్యవసాయ అధికారులు ఏఈవోలు పాల్గొన్నారు. ఏడిఏ పద్మావతి, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, ఏవో మాధవి, యాదగిరిగుట్ట ఏవో రాజేష్, మోటకొండూర్ సుజాత తుర్కపల్లి దుర్గేశ్వరి, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఆర్ఎస్ అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, ఏఈఓలు ప్రిణీత, వినీత, అంజయ్య, భవ్యత, తహసిల్దార్ దామోదర్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.